


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 99 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 25 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## బీహార్‌లో 'సీమాంచల్ న్యాయ యాత్ర' ప్రారంభించిన అసదుద్దీన్ ఒవైసీ..

- యాత్ర ద్వారా ఎన్నిక ప్రచారాన్ని ప్రారంభించిన అసదుద్దీన్
- మహాఘట్‌బంధన్‌లో చేరడానికి సిద్ధమని తెలిపిన హైదరాబాద్ ఎంపీ
- కూటమిలో చేరితో తమకు ఆరు సీట్లు ఇవ్వాలని డిమాండ్




ఢిల్లీ : మహాఘట్‌బంధన్‌లో చేరడానికి తాను సిద్ధంగా ఉన్నానని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన 'సీమాంచల్ న్యాయ యాత్ర' ద్వారా తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాఘట్‌బంధన్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. తమకు ఆరు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన తన యాత్రను కిషన్‌గంజ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాము కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు బీహార్ రాష్ట్ర మజ్లిస్ పార్టీ నేత అఖ్తరుల్ ఇమాన్ ప్రతిపక్ష నాయకుడికి లేఖ రాశారని

## వారిని నేను ఆహ్వానిస్తున్నా: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత




- రాష్ట్ర సాధన కోసం అందరం కలిసి పని చేసి విజయం సాధించామన్న కవిత
- తదుపరి లక్ష్యం సామాజిక తెలంగాణ కోసం అందరం కలిసి సాగుదామని పిలుపు
- జాగృతిలో చేరే కొత్తవారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ

సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లాడుతూ,

## దేశంలో భారీగా మెడికల్ సీట్ల పెంపు.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయం




- దేశంలో మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు ఇవాళ కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు, 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెంచేందుకు..

## తెలంగాణలో ఈ నెల 30 వరకు వర్షాలు.. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం
- మంచిర్యాల, నిర్మల్, వరంగల్, జనగాం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు


హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 30 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మిగతా..2లో



## తిరుమలలో బ్రహ్మోత్సవాలు.. భక్తులు పాటించాల్సిన నిబంధనలు ఇవే..

- తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.
- ఈ మేరకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.

తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. దసరా సెలవులు కావడంతో తిరుపతికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. శ్రీవారి దర్శనం, వాహన సేవలు సజావుగా సాగేందుకు మిగతా..2లో



## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్




- రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన
- వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నట్లు స్పష్టం చేశారు.

అమరావతి : కాకినాడ జిల్లా ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. పస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న

# ఏపీకి ఉపరాష్ట్రపతి.. ఘన స్వాగతం పలికిన సీఎం, గవర్నర్


- రెండు రోజుల పర్యటన కోసం విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి
- గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- స్వాగతం పలికిన వారిలో మంత్రి నారా లోకేశ్
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన రాధాకృష్ణన్
- కనకదుర్గమ్మ దర్శనం, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్న ఉపరాష్ట్రపతి






అమరావతి : భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఏపీ పర్యటనకు విచ్చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన బుధవారం విజయవాడలోని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ

## చిత్తూరుకు కొత్త యూనివర్సిటీ మండలానికి ఒక జూనియర్ కళాశాల



- అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో సమాధానాలు ఇచ్చిన నారా లోకేశ్
- చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు

అమరాతి: చిత్తూరు జిల్లాలో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రావు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు.

**చిత్తూరుకు కొత్త యూనివర్సిటీ - అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ స్పష్టం**

చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో ద్రవిడియన్ యూనివర్సిటీ, ప్రైవేటు రంగంలో అపోలో యూనివర్సిటీ మాత్రమే ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. మిగతా..2లో

## అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారు




- కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
- హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టం తీసుకొస్తే సంపూర్ణంగా మద్దతిస్తాం

- కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఈ సంగతే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.
- కేటీఆర్, గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
- ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు.




హైదరాబాద్ : అభయహస్తం డిక్లరేషన్ లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్‌ను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఈ సంగతే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ బృందం సభ్యులు కలిశారు. తాము ఎదుర్కుంటున్న సమస్యలను

## తెలంగాణలో త్వరలో మరో కొత్త రాజకీయ పార్టీ!.. రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలో జోరుగా చర్చలు



- రాష్ట్రంలో త్వరలోనే మరో కొత్త పార్టీ పురుడు పోసుకోబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.
- రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు బీసీ సెంట్రింగ్‌గా నడుస్తున్నాయి.

హైదరాబాద్: : తెలంగాణ రాజకీయాల్లో కొత్త పార్టీల ట్రెండ్ మళ్లీ మొదలైంది. రాష్ట్రంలో త్వరలోనే మరో కొత్త పార్టీ పురుడు పోసుకోబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మేరకు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో న్యూ పార్టీ లాంచ్ కోసం పెద్ద ఎత్తున చర్చలు, సంప్రదింపులు సైతం జరుగుతున్నాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నూతన పార్టీని అనౌన్స్ చేయగా, బీఆర్ఎస్?కు గుడ్ బై చెప్పిన కల్వకుంట్ల కవిత సైతం కొత్త పార్టీ దిశగా పావులు కదుపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణలో ఈ నెల 30 వరకు వర్షాలు..

## పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడనాల ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం రాగల 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది ఈ నెల 26 నాటికి వాయుగుండంగా మారనుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27న తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో వివిధ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ - మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## తిరుమలలో బ్రహ్మోత్సవాలు..

## భక్తులు పాటించాల్సిన నిబంధనలు ఇవే..

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు . అలిపిరి నుంచి తిరుమల వరకు భద్రతా చర్యలు పటిష్టం చేశామని, చిన్నారుల రక్షణ కోసం చైల్డ్ ట్యాగింగ్ సిస్టం అమలు చేస్తున్నామని తెలిపారు. భక్తులు తక్కువ లగేజీతో తిరుమలకు రావాలని, క్యూ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని, వాహన సేవ సమయంలో చిల్లర నాణేలు విసరరాదని సూచించారు. వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని, ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఆర్టీసీ లేదా టీటీడీ బస్సులను వినియోగించాలని పేర్కొన్నారు మత్తు పదార్థాలు, మద్యం తీసుకొని తిరుమలకు వస్తే కఠిన చర్యలు తప్పవని, ఘాట్ రోడ్లలో ర్యాష్ డ్రైవింగ్ నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు . గ్యాలరీల్లో కూర్చుని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా శ్రీవారి సేవలను తిలకించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతగా వాడుకోవాలని, టీటీడీ గురించి నిరాధార ఆరోపణలు, అసభ్య వ్యాఖ్యలు చేయకూడదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## ఏపీకి ఉపరాష్ట్రపతి..

## ఘన స్వాగతం పలికిన సీఎం, గవర్నర్

మంత్రి నారా లోకేశ్ కూడా ఉన్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముందుగా ఆయన విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆ తర్వాత పున్నమిఘాట్ వద్ద జరగనున్న 'విజయవాడ ఉత్సవ్' వేడుకలకు ఆయన హాజరవుతారు.

## బీహార్‌లో 'సీమాంచల్ న్యాయ యాత్ర' ప్రారంభించిన అసదుద్దీన్ ఒవైసీ..

వెల్లడించారు. మహాఘట్‌బంధన్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని మీడియా ద్వారా కూడా స్పష్టం చేస్తున్నామని ఆయన అన్నారు. తమకు ఆరు సీట్లు కేటాయించాలని అఖ్తరుల్ కోరారని తెలిపారు. ఇప్పుడు నిర్ణయం మహాఘట్‌బంధన్ చేతిలోనే ఉందని అసదుద్దీన్ అన్నారు. తమ ప్రతిపాదనను వారు అంగీకరించని పక్షంలో బీజేపీని ఎవరు గెలిపించాలనుకుంటున్నరో ప్రజలకు అవగతమవుతుందని అభిప్రాయపడ్డారు. అంతిమ నిర్ణయం బీహార్ ప్రజలదేనని ఆయన అన్నారు. భవిష్యత్తులో తమను ఎవరూ నిందించకుండా, బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్ష కూటమితో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తేల్చి చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టం

## తీసుకొస్తే సంపూర్ణంగా మద్దతిస్తాం

చెప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చింది కాని అందులో ఏ ఒక్క దాన్ని అమలుచేయడం లేదన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గిగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

### ఓటమిపై కేటీఆర్ రియలైజ్.. పార్టీ శ్రేణులకు కీలక పిలుపు

కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపును వెంటనే అమలుచేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్లైన అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేష్‌లకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదన్నారు. వీరి కుటుంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**తెలంగాణలో త్వరలో మరో కొత్త రాజకీయ పార్టీ!..**

**రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలో జోరుగా చర్చలు**

మరణించిన గిగ్ వర్కర్స్ కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇంతేకాదు గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## దేశంలో భారీగా మెడికల్ సీట్ల పెంపు..

## కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్ల లో భారీ పెంపునకు ఇవాళ (బుధవారం) కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు ఆమోదం తెలిపింది కేంద్ర కేబినెట్. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది . సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు, 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు 1,18,190కి, పీజీ సీట్లు 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు (వైద్యులు, ఫ్యాకల్టీ, పారామెడికల్ సిబ్బంది) సృష్టించడంతోపాటు భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థ్యం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

## వారిని నేను ఆహ్వానిస్తున్నా:


## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరఫున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

# చిత్తూరుకు కొత్త యూనివర్సిటీ

# మండలానికి ఒక జూనియర్ కళాశాల

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి హామీ మేరకు జిల్లాకు ఒక ప్రభుత్వ లేదా ప్రైవేటు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ద్రవిడియన్ యూనివర్సిటీ ప్రధానంగా భాషాపరమైన విశ్వవిద్యాలయమే కావడంతో, చిత్తూరుకు ప్రత్యేకంగా వేరే యూనివర్సిటీ అవసరం ఉందని లోకేశ్ చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తునిలో విద్యా సదుపాయాల మెరుగుదల: తుని నియోజకవర్గం తొండంగి మండలంలోని రావికంపాడు హైస్కూలును జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య చేసిన విజ్ఞప్తిపై మంత్రి స్పందించారు. గత ప్రభుత్వ కాలంలో జూనియర్ కళాశాలలు నిర్వీర్యం అయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని పునరుద్ధరిస్తూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు 40 శాతం పెరిగాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు కాంపిటీటివ్ మెటీరియల్ అందిస్తున్నామని వివరించారు. ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాల ఉండేలా నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ లక్ష్యాన్ని పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. చేనేత రంగానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం: చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహానికి ప్రత్యేక బృందాన్ని ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు సరఫరా చేసే యూనిఫాంల తయారీ విషయంలో గతంలో చేనేత సంఘాలకు అవకాశం ఇవ్వాలనుకున్నా, వివిధ కారణాల వల్ల సాధ్యం కాలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం వేర్వేరు సంస్థల ద్వారా యూనిఫాం తయారీ జరుగుతున్నా, నాణ్యత, మన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల కొనుగోళ్లలో పారదర్శకత పెంచి, ఏటా 200 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నామని చెప్పారు. చేనేతలకు ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళగిరిలో వీవర్స్ శాల ఏర్పాటు చేశామని, కొత్త డిజైన్లు, బ్రాండింగ్, ప్రమోషన్‌పై చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఉపాధ్యాయ నియామకాల పంపిణీ: డీఎస్సీ నియామకాలపై అసెంబ్లీలో మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అడ్డుకోవడం కోసం వందకు పైగా కేసులు వేసిందని, అయినప్పటికీ వాటిని అధిగమించి విజయవంతంగా డీఎస్సీ నిర్వహించామని లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25న అమరావతి వెలగపూడిలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానిస్తూ, తమ నియోజకవర్గం పరిధిలో ఎంపికైన ఉపాధ్యాయులను అభినందించమని కోరారు. ఉపాధ్యాయ నియామకాలతో పాటు రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇలా చిత్తూరులో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు, జూనియర్ కళాశాలల అభివృద్ధి, చేనేత రంగ ప్రోత్సాహం, ఉపాధ్యాయ నియామకాలలో పారదర్శకత వంటి అంశాలపై మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనలు విద్య, చేనేత రంగాలకు కొత్త ఊపుని ఇస్తున్నాయి.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

మొదటి పేజీ తరువాయి



కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనని పవన్? కళ్యాణ్? తెలిపారు. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నట్లు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించినట్లు వివరించారు. సమస్యల పరిష్కారానికి కమిటీ : కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని ఆయన తెలిపారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. సంక్షేమానికి ప్రాధాన్యం : ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

### ఉప్పాడ తీరంలో ఉవ్వెత్తున ఎగసిపడ్డ అలలు - రోడ్డు ధ్వంసం - రాకపోకలు నిలిపివేత

పిఠాపురం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు.

# తెలంగాణలో త్వరలో మరో కొత్త రాజకీయ పార్టీ!..

# రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలో జోరుగా చర్చలు

మొదటి పేజీ తరువాయి




ఇటువంటి నేపథ్యంలో ఓ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ సైతం రాజకీయ చదరంగంలోకి ఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారనే ప్రచారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

**ప్రియుడి ఇంట్లో ప్రియురాలు సూసైడ్..**

**జరిగింది చూసి భయంతో ప్రియుడు..**

**బీసీ సెంట్రిక్?గా పార్టీ!**

రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు బీసీ సెంట్రింగ్‌గా నడుస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలోని ఏ పార్టీ అయినా బీసీల ఉనికిని విస్మరించి ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలో గత కొంత కాలంగా బీసీల్లో చైతన్యం కోసం పని చేస్తున్న బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ఆధ్వర్యంలో కొత్త రాజకీయ వేదిక రెడీ కాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల పుస్తకాలు, స్పీచ్?ల రూపంలో తన గళం వినిపిస్తున్న చిరంజీవులు.. రాజకీయ పార్టీ స్థాపించే దిశగా ఆలోచన చేస్తున్నారని ఈ మేరకు పలువురు మేధావులతో చర్చలు సైతం జరుపుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ విషయంలో త్వరలోనే కీలక ప్రకటన సైతం ఉండబోతున్నదనే, బీసీల కోసం పోరాటం చేస్తున్న ఆయన బీసీ సెంట్రిక్?గా పార్టీని ప్రకటించే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టం తీసుకొస్తే**

**సంపూర్ణంగా మద్దతిస్తాం: బీఆర్ఎస్ ప్రకటన**

**తీన్మార్ మల్లన్న తర్వాత మరో పార్టీ:**

బీసీలకు ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదంతో ఇటీవలే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే మల్లన్న పార్టీ పేరులో బీసీ ఉంటుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా టీఆర్పీ పేరుతో తన పార్టీని అనౌన్స్ చేశారు. కానీ బీసీల కోసం ప్రయత్నాలు చేస్తున్న చిరంజీవులు పార్టీ పెట్టాలనేదే తన ప్రయత్నమే అయితే ఆ పార్టీకి ఏ పేరు పెట్టబోతున్నారు? ఎప్పటి లోపు అనౌన్స్ చేస్తారు అనేది తెలియాల్సి ఉంది.

**అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్**

**సీఎం కాలేకపోయారు**

హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. దేవుని పేరు చెప్పి ఓట్లు వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలుపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా, ఇవాళ(బుధవారం) కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 'కరీంనగర్ లో ఒక్క బడి తేలేదు.. కనీసం గుడి కూడా తేలేదు. అయినా కరీంనగర్ వాళ్లు బీజేపీకే ఓటు వేస్తున్నారు. బీజేపీ మోసం రాముడికి కూడా అర్థం అయింది. అందుకే అయోధ్యలో బీజేపీని ఓడగొట్టారు. కానీ కరీంనగర్ లో మాత్రం బీజేపీనే గెలిపిస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు. అవసరం లేకున్నా వేసిన జీఎస్టీని ఎత్తేసి కేంద్రం పండుగ చేసుకోండి అంటుంది. మోదీ ఇచ్చిన పదిహేను లక్షలు హామీ ఏమయ్యింది? అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## నీతీశ్‌ను బీజేపీ మానసికంగా రిటైర్ చేసింది- మోదీ 'అవినీతి పాలన' ముగింపునకు అదే నాంది: ఖర్గే

బిహార్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్?- మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?ను బీజేపీ నాయకత్వం మానసికంగా పదవీ విరమణ చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. అది బాధ్యతగా భావిస్తుందని వ్యాఖ్యానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు పట్నాలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రారంభోపన్యాసంలో పలు వ్యాఖ్యలు చేశారు. ఖర్గే అధ్యక్షతన పట్నాలోని సదాకత్ ఆశ్రమంలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్య నేతలు హాజరయ్యారు. స్వాతంత్ర్యం తర్వాత బిహార్‌లో %జఔజ% సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే మన ఓటరు జాబితాను అధికారికంగా ట్యాంపర్ చేస్తున్న వేళ మన రాజ్యాంగాన్ని, ప్రజస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి సమయంలో బిహార్‌లో సమావేశాన్ని నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు.

**ఆ హక్కు కల్పించారు!**

మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం వల్లే మన దేశం అంతర్జాతీయంగా సమస్యలు ఖర్గే దుయ్యబట్టారు. ఎవరినైతే ప్రధాని తన స్నేహితులుగా చెబుతున్నారో వారే ఇప్పుడు భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని ఆరోపించారు. సరిగ్గా 85 సంవత్సరాల క్రితం, రామ్‌గఢ్ సమావేశంలో మొదటి రాజ్యాంగ ప్రతిపాదనను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేసుకున్నార. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా పలువురు కలిసి దేశ పౌరులకు "ఒక వ్యక్తి, ఒక ఓటు" హక్కును కల్పించారని ఆయన పేర్కొన్నారు.

**సమాధానాలకు బదులు అఫిడవిట్లు!**

ప్రజాస్వామ్యానికి పునాది నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలు అని తెలిపారు. కానీ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత గురించి నేడు తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి బదులుగా, ఈసీ అఫిడవిట్లను డిమాండ్ చేస్తోందని తెలిపారు. లక్షలాది మంది ప్రజల ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని, బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రస్తావిస్తూ ఆరోపించారు.

**రాహుల్? గాంధీకి బహిరంగ మద్దతు**

ఓటు దొంగతనం అంటే దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, బలహీనులు, పేదలకు చెందిన రేషన్లు, పెన్షన్లు, మందులు, పిల్లల స్కాలర్‌షిప్‌లు, పరీక్ష ఫీజులను దొంగిలించమేనని విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' బిహార్ ప్రజలలో అవగాహన పెంచిందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతుగా నిలిచారని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## జీఎస్టీ తగ్గింపు తెచ్చే లబ్ధి ఎంత

'జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజల చేతుల్లో దాదాపు రూ. 2 లక్షల కోట్లు పెట్టినట్లే. ఇక దేశంలో వినియోగదారుల కొనుగోళ్లు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతాయి..' అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత వారం మీడియాకు వెల్లడించారు. 'ఈ నవరాత్రి నుంచి దేశంలో నూతన ఆర్థిక అధ్యాయం ప్రారంభమవుతోంది. ఇప్పటికే జీఎస్టీ తగ్గింపునకు, మీకు కల్పించిన ఆదాయపన్ను రాయితీలను కలిపితే 2.5 లక్షల కోట్లు మీరు ఆదా చేసినట్లే. ఇక ఆదా ఉత్సవాలు జరుపుకోండి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా పర్యటిస్తూ వర్తకులు, కొనుగోలుదారులతో భేటీ అవుతున్నారు. 'జీఎస్టీ తగ్గింపు ఒక వరం' అంటూ బీజేపీ నేతలంతా వాట్సాప్ స్టేటస్‌లో మోదీ ఫొటో పెట్టుకుని ప్రచారం చేస్తున్నారు. నిజానికి జీఎస్టీ తగ్గించడం అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న ఉమ్మడి నిర్ణయం. ఈ విషయాన్ని బీజేపీ అగ్రనేతలు మాత్రమే ప్రచారం చేసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకమే. అయితే దేశంలోనూ విదేశాల్లోనూ అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న దృష్ట్యా బిహార్ ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీ ఈ ప్రచారాన్ని చేసుకోవడాన్ని తప్పు పట్టలేము. బీజేపీ మాత్రమే కాదు, కాంగ్రెస్ కూడా జీఎస్టీ తగ్గింపును తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటోంది తామెప్పటి నుంచో జీఎస్టీని గబ్బర్ సింగ్ టాక్స్‌గా అభివర్ణిస్తున్నామని, నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామని, జీఎస్టీ తగ్గించడం తమ వల్లేనని ఆ పార్టీ చెప్పుకుంటోంది. చిదంబరం వంటి కాంగ్రెస్ ఆర్థికవేత్తలు మాత్రమే కాదు, జీఎస్టీ మండలి సమావేశంలో ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా జీఎస్టీ తగ్గింపును స్వాగతించారు. అంటే ప్రస్తుత తగ్గింపు అభిలషణీయమేనని ఒప్పుకోవాలి. ఎవరు తీసుకున్నా, ఎందుకు తీసుకున్నా ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు పెరగడం అనేది మంచిదే కదా! నవరాత్రులు ప్రారంభమైనప్పటి నుంచే ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి తాము ఆదా చేసిన 2.5 లక్షల కోట్లను ఖర్చు పెట్టి వినియోగ వస్తువులను కొనుగోలు చేస్తారని ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి ఆశిస్తున్నారు. ఈ మొత్తం ముందు జీఎస్టీ తగ్గింపువల్ల ప్రభుత్వానికి జరిగే రూ. 48వేల కోట్ల నష్టమెంత? అని నిర్మలా సీతారామన్ అంటున్నారు. భారతదేశంలో ఆర్థికాభివృద్ధి గత పదేళ్ల నుంచి ప్రధానంగా స్వదేశీ వినియోగం ద్వారానే లభించిందని, జీడీపీలో 60 శాతం పైగా వినియోగం వల్లే వచ్చిందని మన ప్రభుత్వం చెప్పుకుంటోంది. 2027 నాటికి మూడవ అతి పెద్ద వినియోగ మార్కెట్ భారత్‌లో ఏర్పడుతుందని ప్రైస్ వాటర్ కూపర్స్ నివేదిక పేర్కొంది. అయితే కొవిడ్ తర్వాత భారతదేశంలో వినియోగం మళ్లీ ఊపందుకున్నప్పటికీ గత రెండుమూడేళ్లుగా పరిస్థితులు మారడం ప్రారంభమైన విషయాన్ని ఆర్థికవేత్తలు గమనించారు. అంతిమ ప్రైవేట్ వినియోగ వ్యయం బాగా తగ్గిపోతోందని, ఆహారం, దుస్తులు, చెప్పులు, రవాణా, ఇళ్లు వంటి వాటి విషయంలో ఖర్చు తగ్గిందని వారు గ్రహించారు. ముఖ్యంగా వినియోగ వస్తువులపై ఖర్చు తగ్గిపోవడం, అత్యవసరం కాని కొనుగోళ్లపై జనం దృష్టి మళ్లించడం, రుతుపవన పరిస్థితుల వల్ల గ్రామీణ డిమాండ్ దెబ్బతినడం, పంట ఉత్పత్తులు పడిపోవడం జరిగింది. అంతేగాక ఉపాధి కల్పన లేకపోవడం వల్ల పట్టణ డిమాండ్ కూడా బలహీనపడడం వల్ల జీడీపీ అభివృద్ధితో నిమిత్తం లేకుండా ఆర్థిక వ్యవస్థ మందకొడిగా మారడం ఆర్థికవేత్తల దృష్టి దాటిపోలేదు. తక్కువ ఆదాయ వర్గాల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, ద్రవ్యోల్బణం మూలంగా ఖర్చు ప్రాధాన్యతలు మారిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రైవేట్ ఖర్చు తగ్గిపోవడం అనేది పన్ను వసూళ్లపై కూడా ప్రభావం చూపుతుంది. డిమాండ్ తగ్గిపోవడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులు కూడా తగ్గిపోతాయి. దాని వల్ల ప్రభుత్వంపై భారం పెరుగుతుంది. దేశంలో ఎగుమతుల కన్నా దిగుమతులు పెరగడం వల్ల వర్తక లోటు కూడా పెరుగుతోంది. 2024 సంవత్సరపు అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం దేశంలో బలహీనమైన ఉపాధి కల్పనా వాతావరణం ఉన్నది. ధరల పెరుగుదలతో పోలిస్తే ఆదాయాల పెరుగుదల చాలా నిదానంగా ఉంది. అభివృద్ధిని వేగవంతం చేసే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గిపోతున్నాయి. వేగంగా అమ్ముడుపోయే వినియోగ వస్తువుల వ్యాపారం (ఎఫ్‌ఎంసీజీ) అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నది. ప్రధానంగా గత మూడేళ్లలో వాటి ధరలు 30 శాతం మేరకు పెరగడంతో వినియోగదారులు జాగ్రత్తపడాల్సి వచ్చింది. ఇవి మాత్రమే కాదు కార్ల కొనుగోళ్లు కూడా గత జూన్ వరకు బాగా పడిపోయినట్లు నివేదికలు వచ్చాయి. ఐటీ కంపెనీలు అతి పెద్ద ప్రైవేట్ రంగ సంస్థలైనప్పటికీ అవి కల్పించే ఉపాధి శాతం తక్కువ, ఇచ్చే జీతాలు కూడా తక్కువే. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను అవి పూరించడం లేదు.

## పాలస్తీనాకు ప్రపంచం ఆసరా

'అమెరికా సొమ్ముతో, బ్రిటన్ ఆయుధాలతో ఉగ్రవాదాన్ని ఆసరా చేసుకుని యూదులు పాలస్తీనా దేశంలోకి చొరబడి అక్కడ దేశాన్ని నిర్మించుకుంటామనటం ఏం న్యాయం? నాజీల చేతుల్లో అనుభవించిన దుర్దశ వారికి శాంతి పాఠాలు నేర్పితే సర్వులూ సంతోషించేవారు'ఇజ్రాయెల్ ఆవిర్భావానికి అగ్రరాజ్యాలు బాటలుపరుస్తున్నప్పుడూ, యూదు ఉగ్రవాదులు మానవబాంబులుగా మారి విధ్వంసం సృష్టిస్తున్నప్పుడూ మహాత్ముడు తన 'హరిజన్' పత్రికలో రాసిన వ్యాసంలోని వాక్యాలివి. ఏడున్నర దశాబ్దాలుగా పాలస్తీనాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న విధ్వంసం, జనహననం మరిన్ని దేశాల కళు తెరిపించాయి. పాలస్తీనాను ప్రపంచపటం నుంచి తుడిచిపెట్టడానికి ఉవ్విళ్లూరుతూ గాజా స్ట్రిప్‌లో అమా నుష హత్యాకాండకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌కు చెంపపెట్టులా పాలస్తీనాను లాంఛనంగా గుర్తిస్తున్నట్టు పది దేశాలు ప్రకటించాయి. బ్రిటన్, కెనడా, పోర్చుగల్, ఆస్ట్రేలియాలు ఆదివారం... ఫ్రాన్స్, మరో అయిదు దేశాలు ఆ మరునాడూ ఈ గుర్తింపు ప్రకటన చేశాయి. ఇప్పటికే భారత్ సహా 147 దేశాలు పాలస్తీనాను గుర్తించాయి. దీంతో ఐక్యరాజ్యసమితిలోని 193 దేశాల్లో 80 శాతం పాలస్తీనాను గుర్తించినట్టయింది. రెండు దేశాల ఉనికిని గుర్తిస్తూ, పాలస్తీనా సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కోరుకుంటూ సమితి నిర్వహించిన ఉన్నత స్థాయి అంతర్జాతీయ సదస్సులో 33 దేశాల ప్రతినిధులు ప్రసంగించారు. ఇప్పటికే 65,300 మంది పౌరులను హతమార్చి, గాజాను మరు భూమిగా మారుస్తున్న ఇజ్రాయెల్ ఆగడాలను ఖండించిన ఈ నిండు సభకు గైర్హాజరు కావటంద్వారా అమెరికా తన నైజాన్ని చాటుకోగా, ఇజ్రాయెల్‌కు మొహం చెల్లలేదు. పాలస్తీనాను గుర్తించటమంటే ఉగ్రవాద సంస్థ హమాస్‌కు బహుమతి ఇచ్చినట్టేనన్న ఇజ్రాయెల్, అమెరికాల తర్కం అర్థరహితమైనది. శాంతియుతంగా పాలస్తీనా కోసం పోరాడుతున్న పాలస్తీనా లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఓ)ను బలహీనపరచటానికి 1987లో హమాస్ ఆవిర్భావానికి లోపాయకారీగా మద్దతునిచ్చింది ఇజ్రాయెలే! దాని కనుసన్న ల్లోనే జనంలో పలుకుబడి పెంచుకుని, మరో సంస్థ ఫతాపై పైచేయి సాధించి, చివరకు 2007లో గాజాలో పాలనా బాధ్యతలు చేపట్టిన హమాస్ ఉగ్రవాద విధానాలను మెజారిటీ ప్రజలు మొదటి నుంచీ వ్యతిరేకించారు. ఎంతో పకడ్బందీగా ఉండే ఇజ్రాయెల్ భద్రతా వ్యవస్థ కన్నుగప్పి 2023 అక్టోబర్ 7న 1,200 మంది పౌరులను కాల్చిచంపి, 240 మందిని అపహరించటం వెనక కూడా 'ఏదో జరిగిందన్న' అనుమానాలు అనేక మందిలో ఉన్నాయి. ఆ సంగతలా ఉంచి హమాస్ దాడిని ఆసరా చేసుకుని సాధారణ ప్రజానీకంపై బాంబుల వర్షం



కురిపించి వేలాదిమందిని హతమార్చటం, ఆహార పదార్థాలూ, నీళ్లు అందకుండా చేసి ఆకలిమంటల్లో ఆహుతి చేయటం ఏ విధంగా సమర్థనీయం? ఇజ్రాయెల్ ఆగడాలను ప్రశ్నించినప్పుడల్లా అక్టోబర్ 7 ఘటన మాటేమిటని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమాయకంగా అడుగుతున్నారు. ఆయనకు ముందున్న జో బైడెన్ ఇదే తర్కంతో ఇజ్రాయెల్ దుర్మార్గాలకు మద్దతునిచ్చారు. అమెరికాలో ఉన్న యూదు ఓటుబ్యాంకుకు ఆశపడి అక్కడి పాలకులు ఇజ్రాయెల్ సాగిస్తున్న ఆగడాలకు డబ్బూ, ఆయుధాలూ సమకూరుస్తున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలో అమెరికా ఏకాకి అవుతున్నదని మరుస్తున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పని చేసి మానవ హక్కుల కోసం, ముఖ్యంగా మహిళల, పిల్లల హక్కుల కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న నవీ పిళ్లై ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్ అధ్యక్షురాలిగా ఇటీవల సమర్పించిన నివేదికలోని వివరాలు దిగ్భ్రాంతి గొలుపుతాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్, ప్రధాని నెతన్యాహూ, మాజీ రక్షణమంత్రి యోవ్ గాలెంట్, ఇజ్రాయెల్ సైన్యం నరమేధం అనదగ్గ చర్యలకు పాల్పడ్డారని ఈ కమిషన్ నిర్ధారించింది. దీని ఆధారంగా అంతర్జాతీయ న్యాయస్థానం నరమేధం జరిగిందని ప్రకటించాల్సి ఉంది. వచ్చే నెలలో 80వ వార్షికోత్సవం జరుపుకోబోతున్న ఐక్యరాజ్యసమితి నిస్సహాయంగా మిగిలిపోవటం ప్రపంచానికి పొంచివున్న పెనుముప్పును తెలియజెబుతోంది. దౌత్యపరంగా ప్రపంచ దేశాలన్నీ తీసుకొస్తున్న ఒత్తిళ్లు ఫలించి కనీసం ఈ దశలోనైనా ఇజ్రాయెల్ దుర్మార్గాలు నివారించలేకపోతే భవిష్యత్తరాలు క్షమించవు.

## ప్రజాస్వామ్యం పేరు మీద అవినీతి రాజ్యం.. మన యువత నేపాల్ బాట పట్టక తప్పదా?

కట్టు బొట్టులో నేపాల్, భారత్ ఒకటేనని మన ప్రధాని అంటున్నారు. అట్లే అక్కడ ఇక్కడ పాలకుల అవినీతిలో, యువత నిరుద్యోగంలో కూడా ఒకటేనా? 187 ప్రపంచ దేశాలలో అవినీతిలో నేపాల్ 107వ స్థానంలో ఉండగా భారత్‌ది 96వ స్థానం. మానవ వనరుల అభివృద్ధిలో నేపాల్ 145వది కాగా, భారత్ 130వది. భారత్‌లో ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా దేశ సంపద ఉండగా, నేపాల్‌లో పది శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా ఆ దేశ సంపద ఉన్నది. మన దేశంలో గాని నేపాల్‌లో గాని ఆర్థికవృద్ధి జరిగింది గాని ఆర్థికాభివృద్ధిలో లేదు. అందరినీ కలుపుకొని పోయేదే ఆర్థికాభివృద్ధి.




### కానీ 100% హైప్.. యూరియా కొరత వెనుక అసలైన కథ

25 శాతం యువత అటు నేపాల్‌లో ఇటు భారత్‌లో నిరుద్యోగ నిస్పృహలతో కుటుంబాలకు భారంగా మారిన వారే. చదువుకున్న యువత నిరుద్యోగం ఇంకా ఎక్కువ. నిరుద్యోగుల్లో 60 శాతం వరకు చదువుకున్నవారే. బీటెక్ లాంటి కోర్సు చేసిన వారి నిరుద్యోగిత రేటు 2025 లో 83% వరకు ఉన్నదని, ఉన్న ఉద్యోగాలు కూడా ఎప్పుడు పోతాయో అని సందేహాలు ఉన్నాయి. వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా..

**ఏబీవీపీ పునరాగమనం.. విద్యార్థి రాజకీయాల్లో కొత్త దిశ**

**నిరాశ నిస్పృహలతో యువత..**

దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించి పోతున్నారు. దీనివల్ల కుటుంబం, సమాజం, దేశం అశాంతికి గురి కాబడుతుంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవ సాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాల కులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు.

పూలలో పొంగిన తెలంగాణ గౌరవం

అతి తక్కువ సాంకేతిక నైపుణ్యం మనదే..

సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకంటే ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్ప స్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామి కులలో కేవలం 4.69% మాత్రమే ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికుల విషయానికి వస్తే చైనాలో 24%, అమెరికాలో 52%, యునైటెడ్ కింగ్డమ్ 68%, జర్మనీలో 75%, జపాన్‌లో 80%, సౌత్ కొరియాలో 96% శ్రామికులు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశం లో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కాబట్టి మన దేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశా భివృద్ధి వేగంగా జరుగుతుంది.

సీజర్ భార్య అనుమానాలకు అతీతం.. మరి ఎన్నికల సంఘం?

అవినీతి ప్రభుత్వాలను స్థాపించామా?

నేపాల్‌లో 2008లో రాచరిక వ్యవస్థను కూలదోసి కమ్యూనిస్టులు అని చెప్పుకునే ప్రజాస్వామ్యవాదులు నేపాల్‌లో ప్రభుత్వాన్ని స్థాపించారు. 2008 నుంచి 18 సంవత్సరాల్లో అక్కడ 15 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వాలు బహిరంగంగానే అవినీతికి బంధుప్రీతికి పాల్పడుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలు విసిగిపోయి పాలకులను గద్దె దించేందుకు పోరాడారు. 2025లో మాజీ రాజు నేపాల్ అంతటా పర్యటించారు. ఆయన సభలకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. నేపాల్ రాచరిక వ్యవస్థను పారదోలి అవినీతి ప్రభుత్వాలను స్థాపించామని ప్రజల్లో ఆలోచన మొదలైంది. ముఖ్యంగా యువత నేపాల్ ప్రభుత్వాన్ని కోలదోయడంలో యువతకూ ఆ దేశ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. రాజకీయ వేత్తలను తరిమికొట్టారు. వారి ఆగ్రహానికి తట్టుకోలేక ప్రధాని కేపీ శర్మ ఓలి, ఆయన మంత్రివర్గ సహచరులు నేపాల్ విడిచి పారిపోయారు.

నిరుద్యోగమే అశాంతికి కారణం..

అక్కడి యువత నిరుద్యోగమే ప్రధాన కారణంగా మనకు కనబడుతుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం నేపాల్ యువతలో ఐదుగురిలో ఒకరు నిరుద్యోగులు.. పాలకులు ప్రజల కు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయారు. మనదేశంలో కూడా 2014లో మన ప్రధాని ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని వాగ్దానం చేశారు. కానీ దానిని నిలబెట్టుకోలేక పోయారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆ లెక్కన 20 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి ఉంటే మన దేశం మెరిసిపోయేది. అలా కాకుండా బిలీనీయర్ల సంఖ్య పెరిగితే దేశం మెరిసిపోతుందనుకోవడం యువతకు అర్థం కావటం లేదు. అందుకే ఇలాంటి పరిణామాలు. ఇలాగే కొనసాగితే భారత్ యువత కూడా నేపాల్ బాట పట్టక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. తస్మాత్ జాగ్రత్త!

## యూరియా పాపం ఎవరిది?

'ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడద'నే సూక్తి అనాది నుంచే పెద్దలు చెప్తున్నారు. అందుకే, నాటి శాతవాహన, కాకతీయుల వంటి రాజుల హయాం నుంచి నిన్నటి తెలంగాణ జాతిపిత కేసీఆర్ పాలనాకాలం వరకూ ఇదే సూత్రాన్ని అనుసరించి పాలన చేశారు. అయితే, దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రతీసారి దీనికి



వ్యతిరేకంగా పాలన సాగుతుండటం బాధాకరం. 'ప్రజాపాలన' అని పేరు పెట్టుకొని, మాది రైతురాజ్యం అని నాటకాలాడే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని కోతలే మిగిలాయి. ఓ వైపు యూరియా కొరత, మరోవైపు కరెంటు కోత వెరసి రాష్ట్రంలో రైతాంగం అవస్థల పాలవుతున్నది. పంటను కొనలేమని చేతులేత్తేసిన కాంగ్రెస్ సర్కారు బోనస్‌ను బోగస్‌ను చేసింది. రైతులకు పంటనే దక్కకుండా చేస్తే ఏ గోల ఉండదన్నట్టుగా ఇప్పుడు ఎరువులను సైతం అందించలేకపోతున్నది. ఏటా ఏడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా వాడని తెలంగాణను సాగు విస్తీర్ణం పెంచి దాదాపు 27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకానికి పెంచితే.. ఈ సీజన్‌లో ఈ కేంద్ర, రాష్ట్ర పాలనా వైఫల్యం, ముందుచూపు లేనితనం వల్ల ఇప్పటివరకూ తెలంగాణకు కేటాయించింది తొమ్మిదిన్నర లక్షల మెట్రిక్ టన్నులే. అందులోనూ వచ్చింది 5 లక్షల మెట్రిక్ టన్నులు కూడా దాటకపోవడమే నేటి యూరియా సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఓవైపు సీజన్ దాటిపోతుంది, ఎరువు అందకపోతే పంట ఎండిపోతుంది. పైసా పైసా కూడబెట్టుకున్నదంతా పెట్టుబడిగా పెట్టి నాట్లేసిన రైతన్న, సమయానికి ఎరువులందకపోవడంతో మలమల మాడుతూ పంటలెండిపోతుంటే కన్నీరు కారుస్తున్నాడు. కన్నబిడ్డలా పెంచుకున్న పైరు తన ముందే రంగుమారి, జవజీవాలను కోల్పోతుంటే తల్లడిల్లిపోతున్నాడు. ఒక్క బస్తా యూరియా కోసం ఇక్కడా, అక్కడా అని కాదు.. ఆదిలాబాద్ నుంచి నల్లమల కొండల దాకా అదే పనిగా తిరిగి చివరికి తనువు సైతం చాలిస్తున్నాడు. ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎలాంటి పాషాణ హృదయుడినైనా కన్నీళ్లు పెట్టిస్తాయి. అయ్యో పాపం అనిపిస్తాయి, కానీ 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలకు మాత్రం చీమకుట్టినట్టైనా కావడం లేదు. నేటి రాష్ట్ర, కేంద్ర పాలకులు ఒకరి మీద ఒకరు నెపం తోసి తప్పించుకుంటున్నారు. ఇంక కొందరు నాయకులేమో యూరియా కోసం అల్లాడుతున్న రైతన్నలను చూసి రాజకీయ ప్రత్యర్థులంటున్నారు. తిన్నదరగక లైన్లలో ఉంటున్నారని ఒకరంటారు. వచ్చే పంట కోసం దాచుకుంటున్నారని ఇంకొకరంటారు. అసలు యూరియా కొరత లేనే లేదు, అంతా డ్రామా అని మరొకరంటారు. ఇక ఏకంగా ముఖ్యమంత్రేమో ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రైతన్నకు బస్తా యూరియా అందించలేకపోతున్నారు. కడుపు రగిలి అన్నదాత ఆవేదనతో చేసే ఆర్తనాదాలను మాత్రం మన్నించవద్దంటారు ముఖ్యమంత్రి రేవంత్. దేశద్రోహం కేసులు బనాయించి జైళ్లలో పెట్టమంటున్నారు. ఇక మరో వారం రోజుల్లో వానకాలం పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు మొదలు పెడుతున్నామని చెప్తున్న ప్రభుత్వమే పంట చివరిదశకు వచ్చేవరకూ కనీసం యూరియాను కూడా అందించలేని దుస్థితి తెలంగాణలో మాత్రమే కన్పించడం విచారకరం. నిన్నటికి నిన్న ఒక ఎమ్మెల్యే సిబ్బంది ఏకంగా లారీ లోడ్ యూరియాను మళ్లిస్తే శిక్షించాల్సింది పోయి, మిన్నకుండిపోయారు ప్రభుత్వ పెద్దలు. సగటు తెలంగాణ వాది మదిలో ఇందుకా ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చుకున్నది, ఇందుకా విద్యార్థులు బలిదానాలు చేసి మనకు రాష్ట్రాన్ని అందించిందనే ఆవేదన మొదలవుతున్నది. ఇప్పటికైనా చేతనైతే కష్టాలు పెట్టకుండా పాలించండి, చేతగాకుంటే దిగిపోండి అని ప్రజలు ప్రభుత్వాన్ని గద్దిస్తుండటం గమనార్హం.

## ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థాపక దినోత్సవం. రక్తదాన శిబిరం"



పులివెందులకదిలించే వార్త/ సెప్టెంబర్ 24: ఎన్ ఎస్ ఎస్ వ్యవస్థాప దినోత్సవ సందర్భంగామెగా రక్తదాన శిబిరం' కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం ద్వారా, అవసరంలో ఉన్న ఎంతోమందికి మీరు జీవితాన్ని ఇవ్వవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని, కొత్త రక్తం ఉత్పత్తి అవ్వడానికి సహాయపడుతుందని ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ మెగా రక్తదాన శిబిర కార్యక్రమం, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. భార్గవ మరియు వారి సిబ్బందితో పాటు స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఔత్సాహికులైన కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు 17 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల ఇద్దరు ఎన్.ఎస్.ఎస్ అధికారులు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కుమారి. మాధవి, కళాశాల సూపరింటెండెంట్ శివరామిరెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేశారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో అన్నపూర్ణాదేవి అలంకారంలో మాలే గంగమ్మ



పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో "మా లే గంగమ్మ ". దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు మూడవరోజు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన గాయత్రి నామస్మరణ కుంకుమార్చన, తదితర పూజ కైకర్యాల అనంతరం మాలే గంగమ్మ ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణదేవిగా అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగిందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందుతూ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల.గంగమ్మ నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు





పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన బాల.గంగమ్మ (93 సంవత్సరాలు) బుధవారం మరణించడం తో ఆమె కుమారులు శ్రీరాములు,పెద్ద రామాంజనేయులు, చిన్న రామాంజనేయులు, కుమార్తె లు వెంకటలక్షుమ్మ, రామలక్షుమ్మ, రామాంజణమ్మ,గంగాదేవి,గంగా భవాని లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ అరవింద్ తో కలిసి గ్రామం లోని మృతురాలి నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప లోని ఎల్ వి ప్రసాద్ నేత్రనిధి పంపినట్టు రాజు తెలిపారు. అనంతరం నేత్రదానం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇవ్వడం తో మరణించిన మళ్ళీ జీవించే బృహత్కార్యం నేత్రదానం అని కావున ప్రతిఒక్కరు నేత్రదానం పై అవగాహన కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 9966509364 కి సంప్రదించినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించి అంధులకు అమర్చడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు డాక్టర్ వివేకానంద రెడ్డి యాదవ్,డాక్టర్ రామగంగాధర్ యాదవ్,రాధాక్రిష్ణ, ప్రవీణ్, ,నిరంజన్ లు మరియు గ్రామ పెద్దలు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా.







పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావంతో ముందుకు సాగాలని, పరిశుభ్రత పాటిస్తూ ఇతరులకు సహాయం చేయాలని సూచించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాలనారాయణ మాట్లాడుతూ దేశ పురోగతికి ప్రతి విద్యార్థి తనవంతు సేవ చేయాలని,ఒకరికి మరొకరు సహకరించుకోవడం మానవతా అని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ సమాజం అవసరాలు,సమస్యలను గుర్తించి ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొని సహాయపడాలని వివరించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ టు కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావము విధులు సోదాహరణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సింహాద్రిపురం లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### మారెడ్డి జోగిరెడ్డి ప్రారంభించి సింహాద్రిపురం



కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సింహాద్రిపురంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి తుంగభద్ర ప్రోజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రారంభించి, లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ, " పేద ప్రజలకు నాణ్యత కలిగిన రేషన్ సరఫరా పొందేందుకు, అక్రమాలు, అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయి. ఏటీఎంకార్డు సైజులో, క్యూఆర్ కోడ్‌తో తయారైన ఈ స్మార్ట్ కార్డులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా పని చేస్తాయి. కూటమి ప్రభుత్వం పాలనలో పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఇలాంటి శ్రేయస్కరమైన కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి కుటుంబ సభ్యుల వివరాలు సహా పూర్తిస్థాయిలో కార్డులు ఇవ్వడం జరిగింది..గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నిర్ధారణతో, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా కార్డుల పంపిణీ పూర్తయింది. పేద ప్రజలకు నమ్మకాన్ని, సురక్షిత పాత్రికేయాన్ని కలిగిస్తుందని మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం ఎమ్మార్వోసాయినాథ్ రెడ్డి ,డిప్యూటీ ఎమ్మార్వో హరిబాబు , వీఆర్వో పుష్పరాజు సింహాద్రిపురం మండల కూటమి నాయకులు పుష్పాల శ్రీధర్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి, పిజి గోపాల్ రెడ్డి గజ్జల సునీల్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి ,చర్మలా రఫీ,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో బీద కుటుంబాలకు సరుకుల పంపిణీ



కమలాపురం కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు సీఐ రోషన్ చేతుల మీదుగా అవసరమైన ఇంటి సరుకులు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఇలా పంపిణీ చేయడంలో ట్రస్ట్ కృషితో పాటు, దాతలు, కూడా భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. వీటి ద్వారా ఎంతోమంది బీద కుటుంబాలకు సహాయం సహకారం అందుతోంది.ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు అవసరమైన వస్తువులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తుందన్నారు. అలాగే ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు ముదిరాజ్ రాము సచివాలయం -3 ఏఎన్ఎం రోజా , విఆర్ఓ రమేష్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు -2025


### ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము











కదిరి పట్టణం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము - 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 - 221066, 221366 శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు -2025 శ్రీవారి ఆలయములో 22.09.2025 నుండి 02.10.2025 వరకు దశరా శరన్నవరాత్రి ఆలంకార మహోత్సవములు జరుగును దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా మొదటి వరోజు నేడు 22.09.2025 వతేదిన స్వామి వారి శ్రీ మత్స్యావతార అలంకరణలో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహు స్వామి వారు

### దశావతారులు ప్రసిద్ధం యొక్క ప్రాముఖ్యత

శ్రీమన్నారాయణుడు జగత్తును సృష్టించాలి అనుకున్నప్పుడు రజోగుణాన్ని తీసుకొని బ్రహ్మ అన్న నామంతో సృష్టి చేస్తాడు. రక్షించాలి అనుకున్నప్పుడు సత్వగుణాన్ని తీసుకొని విష్ణువు అన్న నామంతో రక్షిస్తాడు. సంహరించాలి అనుకున్నప్పుడు తమోగుణాన్ని తీసుకొని రుద్ర నామం తో సంహరిస్తాడు. సూక్ష్మ దృష్టితో చూస్తే ఈ మూడు రక్షణకే. అవసరమైనపుడు సృష్టించడం, అవసరం లేని దాన్ని తప్పించడం, ఈ రెండూ రక్షణలో భాగమే. క్షీరసాగరమున ఆదిశేషునిపై పడుకుని ఉన్న స్వామి " సహస్ర శీర్ష పురుష: సహస్రాక్ష: సహస్రపాత్" అని చెప్పినట్టుగా పరమాత్మ విశ్వరూపమే అన్ని అవతారాలకు ఆధారం. స్వామి అవతారాలు అనంతాలైనా దశావతారులు ప్రసిద్ధం కాగా ప్రధానంగా పురాణాల్లో పేర్కొనబడినవి 24 అవతారాలు. ఈ అవతారాల వైశిష్ట్యం, వైభవం, విశేషాలు, ధర్మ సూక్ష్మాలు తెలుసుకోదగినవి. సృష్టి కార్యంలో అలసిన బ్రహ్మ ఆ కల్పాంత సాయంసంధ్యలో రవ్వంత కునుకు తీసెను.. ఇదే అదనుగా చూసుకొని హయగ్రీవుడనే రాక్షసుడు బ్రహ్మదగ్గరనుండి వేదాలను చేజిక్కించుకొని మహాసముద్రంలోకి ఉరుకెత్తాడు.. శ్రీమన్నారాయణుడు మత్స్యరూపంలో ఆ రాక్షసుని వెదకి, చంపి, వేదములను తిరిగి తెచ్చి బ్రహ్మకిచ్చాడు.. ఆ రాక్షసుడిని సంహరించిన విధం పోతన భాగవంలో ఇలా వర్ణించాడు

### మత్స్యావతారం విశిష్టత

మహాప్రళయం సంభవించినప్పుడు భూమిని పడవగా చేసి సప్త ఋషులను, కొందరు ముఖ్యులైన ప్రజాపతులను ఆ పడవలో ఉంచి వాసుకిని తాడుగా తన కొమ్ముకు కట్టుకుని ప్రళయకాలం మొత్తం సముద్రంలో పడవను తిప్పెను మత్స్యావతార ములో ఉన్న విష్ణుమూర్తి అదే సమయంలో నిద్రాముద్రలో ఉన్న బ్రహ్మ నుండి వేదాలను అపహరించుకుని వెళ్లిన సోమకాసురుడిని తన కొమ్ముతో చీల్చి వధించి వేదాలను రక్షించిన అవతారం మత్స్యావతారము.

# మేయర్ వసీం..ఎమ్మెల్యే దగ్గుపాటికి బహిరంగ క్షమాపణ చెప్పు

### లేదంటే నీ ఛాంబర్ ని ముట్టడిస్తాం..అర్బన్ టీడీపీ మైనార్టీ నాయకుల హెచ్చరిక

### ఒక ఎమ్మెల్యేకి అభివృద్ధి పనులు ప్రారంభించే హక్కు లేదా

### కమిషనర్ మీ ఇంట్లో పనిమనిషి అనుకున్నారా..?

### నీ అంకుల్, నువ్వు నగారానికి ఏం చేశారో అందరికీ తెలుసు







అనంతపురం అర్బన్, కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై తీవ్ర విమర్శలు చేసిన మేయర్ వసీం బహిరంగ క్షమాపణ చెప్పాలని.. తెలుగుదేశం పార్టీ అర్బన్ టీడీపీ మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైఫుద్దీన్, కార్పొరేటర్ జనబలం బాబా మాట్లాడుతూ మేయర్ చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సైఫుద్దీన్ మాట్లాడుతూ మేయర్ తో పాటు కార్పొరేటర్లు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. అసలు వసీం ఎప్పుడు రాజకీయాల్లో వచ్చాడు.. ఆయనకు చరిత్ర గురించి ఏం తెలుసునన్నారు. తన అంకుల్ వెంకట్రామిరెడ్డి సహకారంతో దొడ్డిదారిన మేయర్ అయ్యారన్నారు. 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే అనంత వెంకట్రామిరెడ్డిని 40రోజుల్లోనే కుప్పకూలేలా ఎమ్మెల్యే దగ్గుపాటి 23వేల ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. కేంద్ర నిధులతో వచ్చిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయకూడదని ఎక్కడ రాసిందని నిలదీశారు. అది మీ ఇంట్లో సొమ్ము కాదన్నారు. పైగా కమిషనర్ కూటమికి అనుకూలంగా పని చేస్తున్నరాంటూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ ని బెదిరించడానికి ఆయన మీ ఇంట్లో పని మనిషి కాదంటూ చురకలంటించారు. వెయ్యి కోట్ల అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారని.. కేంద్రం నుంచి నిధులు తెచ్చామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. వాస్తవంగా ఆ నిధులు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చినవి అన్నారు. గత వెంకట్రామిరెడ్డి గురించి చిన్నపిల్లాడిని అడిగినా ఆయన 9నెంబర్ల లీడర్ అని చెబుతారన్నారు. మైనార్టీలకు ద్రోహం చేసింది వెంకట్రామిరెడ్డేనంటూ విమర్శలు చేశారు. మేయర్ తన వ్యాఖ్యలను ఉపసహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయన ఛాంబర్ని ముట్టిస్తామన్నారు. మేయర్ వసీం పిచ్చెక్కి మాట్లాడుతున్నాడని.. ఆయన ఏం అభివృద్ధి చేశాడో వైసీపీ కార్పొరేటర్లే చెబుతారన్నారు. ఎన్నో సార్లు కౌన్సిల్ సమావేశాల్లో కార్పొరేటర్లు మీకు వ్యతిరేకంగా కింద కూర్చొని నిరసన తెలపలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధితో పాటు పాలనపై అవగాహన లేకుండా మేయర్ గా కొనసాగుతున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక.. కుల్లు, కుతంత్రాలతో ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతి నిత్యం ఆయనపై ఏదో విధంగా బురదచల్లాలని చూస్తున్నారని ఆరోపించారు. మా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రజల సంక్షేమం, అభివృద్ధి వైపు మాత్రమే చూస్తున్నారని స్పష్టం చేశారు.

## రైతులకు శనగ, మినుము పంటలపై పాటించవలసిన మంచి యాజమాన్య పద్ధతులు

### సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ వి నరసింహ రెడ్డి





కమలాపురం కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: కమలాపురం మండలం చిన్నచెప్పలి, రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ వి నరసింహ రెడ్డి రైతులకు శనగ, మినుము పంటలపై పాటించవలసిన మంచి యాజమాన్య పద్ధతులు వివరించినారు. విత్తనశుద్ధి టేబుకెనజోల్, ఇమిడాక్లోప్రిడ్ వంటి తెగుళ్ల మరియు పురుగు మందులతో చేసినట్లుతే పంటను 20 రోజుల వరకు చీడపీడలు ఆశించవని తెలిపారు. వేపకషాయం లేదా వేప నూనె తో కానీ పంట మొదటి దశ లో పిచికారి చేసినట్లుతే గుడ్డు దశ నుండి అరికట్టవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి యమ్. సరస్వతి మాట్లాడుతూ ఈ పంట నమోదు ఖరీఫ్ 2025 సీసన్ కు గాను ఈ నెల ఆఖరిలోపల చేసుకోవాలని, తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో జిప్సమ్,డిఎపి అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది, వెటరినరీ అసిస్టెంట్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు మరియు రైతులు పాల్గొన్నారు.

## రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలను పరిష్కరించండి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

### ప్రజల ఇబ్బంది దృష్ట్యా చాలా చోట్ల రోడ్లు నిర్మించాల్సి ఉందన్న సునీత

### మొత్తం రూ. 150 కోట్లు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే సునీత



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని.. అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో జీరో అవర్లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల రోడ్ల సమస్యలు లేకుండా చేసినప్పటికీ.. ఇంకా కొన్ని రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీల దగ్గర నుంచి వయా కనగానపల్లి మీదుగా చిగురచెట్టు వరకు, తగరకుంట నుంచి ఎగువపల్లి, తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు ఆఫీస్ దగ్గర నుంచి చిగిచర్ల వరకు ఉన్న ప్రధాన రోడ్లు వేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా యాలేరు తగరకుంట గ్రామాల మధ్యలో ఓపెన్ చేసిన రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించామన్నారు. ఇంకనూ సుమారుగా 15కిలోమీటర్ల రోడ్డు పనులు నిధులు లేక ఆపాల్సి వస్తోందన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు సౌకర్యం కోసం మరియు నియోజకవర్గంలోని ఇతర రోడ్ల నిర్మాణాలకు సుమారు 150కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా దీనిని వెంటనే పరిగణలోకి తీసుకోవాలన్నారు.

## 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ

### - : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు పాత ఈ-పాస్ మిషన్ల స్థానంలో అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆత్మకూరు, కూడేరు మరియు గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితమైన సేవలు మరియు ప్రతి లావాదేవి రియల్ టైంలో నమోదు అవుతుందన్నారు. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్లు 27వ తేదీలోగా అందజేసి అందుకు సంబంధించిన శిక్షణను అందరు డీలర్లకు ఇవ్వాలని విజన్ టెక్ ఇంజినీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు తహసీల్దార్లు మరియు పౌరసరఫరాల డిప్యూటి తహసీల్దార్లు వారి వారి మండలాలలో క్రొత్త ఈ-పాస్ మిషన్ల పంపిణీ కార్యక్రమమును పర్యవేక్షించడం చేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏపీ హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: అనంతపురం జిల్లా తాడిపత్రి కూచే వారి పల్లె రాజా ( డిప్యూటీ తాసిల్దారు )కుమారుని వివాహం ఆహ్వానం మేరకు పుట్లూరు రోడ్డు లో సత్యసాయి కళ్యాణమండపం లో నూతన వధూవరులు నాగ కుమారు, ప్రవల్లిక వివాహాని కి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కాట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి

## కోమలి ఛాయమ్మ, నాగిరెడ్డి సతీమణి పార్థివ దేహం కి పూలమాల వేసి నివాళులర్పించిన ఏపీ హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి




తాడిపత్రి, కదిలించే వార్త/ సెప్టెంబర్ 24: అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని గురు లాడ్జ్ దగ్గరలో కోమలి దేవేందర్ రెడ్డి అన్న నాగిరెడ్డి సతీమణి చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు ఉదయం వారి స్వగృహం కి వెళ్లి పార్థివ దేహం కు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కాట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి

## నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** కడప నగరంలోని కాగితాలపెంట మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి కార్యాలయం లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం అలాగే నూతన కమిటీ ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం.రమేష్ మాదిగ ల ఆదేశాల మేరకు నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధికార అనంతరం ప్రతినిధి ఎదురూరు బాబు మాట్లాడుతూ గత 30 సం,, సుదీర్ఘ పోరాట ఫలితంగా ఈ అసెంబ్లీ సమావేశాల్లో యస్ సి వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి కూటమి ప్రభుత్వం కి మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి నాయకులు కృతజ్ఞతలు తెలియలిజేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్న మాదిగలు హర్షం వ్యక్తం చేశారు. 70 సం, పైబడి యస్ సి రిజర్వేషన్ మాదిగల కు అందక అభివృద్ధి చెందలేదని యస్ సి వర్గీకరణ ద్వారానే యస్ సి లో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందుతాయని ముందు చూపుతో వర్గీకరణ చేసింది. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాల్లో రిజర్వేషన్ బిల్లు ఆమోదింపచేసిన ఘనత సియం చంద్రబాబు నాయుడు దే నిజంగా మాదిగల కు పెద్దన్నగా ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మాదిగలందరు కొనియాడారు. బుధవారం కడప జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు అధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కడప నగర అధ్యక్షుడు గా పైయిటి సునీల్ కుమార, కడప నగర కార్యదర్శి గా సమగాల్ల రాజు, కడప జిల్లా గౌరవ అధ్యక్షులు గా చిట్వేల్ చిన్న సుబ్బయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కడప నగర అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్ మాట్లాడుతూ మాదిగల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని జాతి ప్రయోజనాలకోసం నావంతు కష్టపడి పని చేస్తానని తెలియజేస్తూ నన్ను కడప నగర అధ్యక్షులు గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం. రమేష్ మాదిగ కి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు కి కడప జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని తెలిపారు.

## అభివృద్ధికి నోచుకోని కడప నగరం.

### కడప నగరాన్ని మురికి దుర్వాసన నుండి కాపాడండి.

### ప్రజలు అనారోగ్యాలనుండి రక్షించండి.

### ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బూల్ భాష.



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** కడప నగరం అభివృద్ధికి నోచుకోవడం లేదని నగరంలో ఎక్కడ చూసినా మురికి దుర్వాసన తో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలు ఏ మూలన పడేశారో అర్థం కావడం లేదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కార్పొరేషన్ అధికారులు స్థానిక కార్పొరేటర్ల పై మండిపడ్డారు. కడప నగరంలో స్థానిక ఎన్నికల్లో గెలుపొందటం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి కడప నగర ప్రజలకు ప్రజాప్రతినిధులు మోసం చేశారని ఈ మోసాన్ని నిరంతరం అనువదించాల్సినదేనని ఆయన అన్నారు. చిన్నపాటి వర్షం వస్తే ఎక్కడ చూసినా మురికి నీవే నిలబడి పోతున్నాయని గత అసెంబ్లీ ఎన్నికల్లో గొంతు చించుకొని మాట్లాడిన ఎమ్మెల్యే కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. స్థానికంగా ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక కార్పొరేటర్లు ఇష్టాచారంగా వ్యవహరించారని కార్పొరేటర్లు వారి డివిజన్లో అభివృద్ధికి కూడా ఆటంకం గా మారారని ఆయన అన్నారు. కొంతమంది కార్పొరేటర్లు వారి వారి డివిజన్లో అభివృద్ధి కోసం పాటుపడారే తప్ప మిగతావారు ఎవరూ కూడా వారి డివిజన్లో అభివృద్ధి గురించి ఏ రోజు పట్టించుకోలేని పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరం మొత్తం మురికి నీటితో దోమలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దోమలకు సంబంధించిన పిచికారి మందులు కూడా పిచికారి చేయలేని పరిస్థితిలో కార్పొరేషన్ అధికారులు ఉన్నారని దీనివల్ల స్థానిక ప్రజలు దోమకాటుకు గురి అయి మలేరియా, టైఫాట్, డెంగు, చికెన్ గునియా లాంటి విష జరాలతో వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి కడప నగరంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మీ పార్టీలు మీ కుమ్ములాటలు పక్కనపెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడటం కోసం కడప నగరంలో మురికి కాలువల నిర్మాణం దోమల నివారణ కోసం యుద్ధం చేయాలని ఆయన హితవు పలికారు. మీకు నమ్మి ఓటు వేసిన ప్రజలను అనారోగ్యాల పాలు చేయొద్దని ఆయన సంబంధిత కార్పొరేటర్లకు ప్రజాపతినిధులకు అధికారులకు తెలియజేశారు. లేనిపక్షంలో తమ తమ డివిజన్ పరిధిలో ప్రజలను చైతన్యం పరిచి మీ డివిజన్ కార్యాలయాలు ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కడప మేయర్ అవినీతి అక్రమాలకు పాల్పడి కార్పొరేషన్ సర్వనాశనం చేశారు...



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** కడప నగర మేయర్గా పనిచేసిన వ్యక్తి అవినీతి అక్రమాలకు పాల్పడి కార్పొరేషన్ను సర్వనాశనం చేయడమే కాకుండా నైతిక విలువలను విస్మరించి నేటికీ కుర్చీని పట్టుకుని వేలాడటం దారుణమని తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప కార్పొరేషన్లో 9 సంవత్సరాలుగా మేయర్గా ఉన్న వ్యక్తి, పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న మరోవ్యక్తి నగర పాలక సంస్థను భ్రష్టు పట్టించారన్నారు. తొలినుంచి తాము కార్పొరేషన్లో మేయర్ చేసిన అవినీతి చేశారని చెబుతుండగా ప్రజలు విశ్వసించారన్నారు. ఈ విషయంగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామన్నారు. ఈ క్రమంలో మేయర్పై విచారణ జరిగి నోటీసులు ఇవ్వడం తొలగించడం జరిగిందన్నాయి. అయితే అవినీతికి పాల్పడిన వ్యక్తి చేసిన అది చాలదన్నట్లు న్యాయస్థానాలకు వెళ్లి స్టేలు తీసుకోవడం, తొలగింపును ఆపడం రకారకాలుగా ప్రయత్నాలు చేశాడన్నారు. చివరగా నిన్నటిరోజు రాష్ట్ర ప్రబుత్వం తొలగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ను కూడా ఇచ్చిందన్నారు. మేయర్ గా ఉన్న వ్యక్తితప్పు చేశాడని రుజువైందని, అధికార దుర్వినియోగం చేశాడని, చట్టం తెలిసిన, నైతికత కలిగిన వ్యక్తిగా ఎప్పుడో రాజీనామా చేసి డిప్యూటీ మేయర్ అయిన ముస్లిం మహిళకు పదవిని అప్పగించాల్సి ఉందన్నారు. తప్పుచేసినట్లు నిర్ధారణ అయిన తరుణంలో ఇప్పటికైనా తప్పుకుని డిప్యూటీ మేయర్కు అవకాశం ఇస్తే కౌన్సిల్ సమావేశాలు జరిగి ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రస్తుత వైసీపీ కౌన్సిల్ కారణంగా నగర అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోందన్నారు. అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే సమస్యల పరిష్కారంతోపాటు నగరాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ క్రమంలో రానున్న కాలంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న తరుణంలో కడప నగర ప్రజలు టీడీపీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే, కార్పొరేషన్ మేయర్ ఒకే పార్టీకి చెందిన వారైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లాగా కడప నగర అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సూర్యనారాయణరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, నగర ఉపాధ్యక్షులు గౌతం కుమార్ తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

## దసరా సెలవులలో తరగతులు నిర్వహిస్తున్న విజిడం స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలి




కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** జిల్లా లో ప్రైవేటు టీచర్ల ను విద్యార్థులనుకు దసరా సెలవులు ఇవ్వకుండా వేధిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల జయరాజు, రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండెల ఓబులేసు విసిడం స్కూల్ బయట నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించినప్పటికీ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి తరగతి నిర్వహిస్తున్న కడప నగరంలోని విస్డం స్కూల్ విద్యార్థులను టీచర్లను దసరా సెలవులలో తప్పకుండా రావాలని బలవంతం చేస్తున్నారని రాకుంటే ఫైల్ అవుతారని బెదిరిస్తున్నారని అన్నారు. కడప నగరంలో ఉన్నటువంటి విస్డం స్కూల్ యాజమాన్యం దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాము పాఠశాలలకు స్కూల్ వర్క్ పేరుతో రావాలని చెబుతున్నారని అన్నారు.సంబంధిత విద్యా శాఖ అధికారులు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ ఎదేచ్చగా వర్క్ షాప్,స్కూల్ వర్క్ జరుపుతున్నా పట్టించుకోలేదు అన్నారు.ప్రైవేటు టీచర్లను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు మానసికంగా ఇబ్బంది గురిచేస్తున్నారు విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విస్డం స్కూల్ యాజమాన్యం రక్త మాంసాలను జలగలుగా పీలుస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ తీవ్ర స్థాయిలో వారిని మానసిక శోభకు గురి చేస్తూ ఉన్నారని తెలియజేస్తున్నాను. ఇక్కడ పనిచేస్తున్నటువంటి పాలయ్య విద్యార్థి సంఘం విద్యార్థి సంఘం నాయకులను బెదిరిస్తూ వారి మీద దాడి చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు స్కూల్ ను ఒక జైలుగా మార్చి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న యాజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ ఉన్నాము. ఓవర్ డ్యూటీ చేయించుకుని కనీసం పండుగ పూట బోనస్ లు కూడా ఇవ్వరని కానీ పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర మాత్రం ఉపాధ్యాయులదే అన్నారు.శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు.ప్రైవేటు టీచర్లకు సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్న పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బయన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా వసీం

### ఎమ్మెల్యే దగ్గుపాటి పెత్తనం చేయాలనుకుంటే గేటు కూడా తాకలేరు

### మేయర్ వసీంకు పలు కార్పొరేషన్ల డైరెక్టర్ల హెచ్చరిక

### ఎమ్మెల్యే దగ్గుపాటి నీలాగా అడ్డదారుల్లో పదవిలోకి రాలేదని చురకలు

### ఆయన గురించి మాట్లాడటప్పుడే తస్మాత్ జాగ్రత్త




అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** నాలుగేళ్లకుపైగా మేయర్ గా కొనసాగుతున్న వసీంకు ప్రోటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా అంటూ పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ప్రశ్నించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో బొమ్మినేని శివ, పిఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న మీడియా సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజు మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తుంటే సంతోషించాల్సింది పోయి.. విషం చిమ్ముతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసలు మేయర్ ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు. ఏ పని ప్రారంభించాలన్నా.. అనంత వెంకట్రామిరెడ్డి మాత్రమే కనిపించేవారన్నారు. నువ్వు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి సంతకాలు చేసేందుకే పరిమితమయ్యావన్నారు. అసలు మేయర్ గా నీకు గౌరవం వచ్చింది.. మా ప్రభుత్వం వచ్చాకనేనన్నారు. వాస్తవంగా ప్రోటోకాల్ గురించి మాట్లాడుతున్న నీకు ప్రోటోకాల్ ఇచ్చింది ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మేయర్ కాక ముందు ఎక్కడున్నావో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. కనీసం ఏ రోజైనా జెండా పట్టావా అని నిలదీశారు. టీడీపీకి చెందిన ఖాజా అనే వ్యక్తి లేకపోతే నువ్వు ఎక్కడ ఉండేవాడివో తెలుసుకోవాలని సూచించారు. దగ్గుపాటి నీలాగా దొడ్డి దారిలో పదవిలోకి రాలేదని.. 40రోజుల ముందు వచ్చి 23వేల ఓట్ల మెజార్టీతో గెలిచి.. ఎమ్మెల్యే అయ్యారన్నారు. మూడేళ్లలోనే 1045కోట్లతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న నువ్వు గుండెల మీద చేయి వేసి ఆలోచించుకోవాలన్నారు. అసలు ఆ రోజు నిధులు తెచ్చింది టీడీపీ ప్రభుత్వంలో అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మా ప్రభుత్వంలో నిధులు తెస్తే.. మీరు ప్రారంభోత్సవాలు చేసుకుని మీ గొప్పలుగా చెప్పుకున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మున్సిపాల్టీలో పెత్తనం చేస్తున్నారని అనవసర మాటలు మాట్లాడొద్దన్నారు. ఆయనే పెత్తనం చేయాలనుకుంటే నీతో పాటు మీ కార్పొరేటర్లు మున్సిపల్ కార్యాలయం గేటు కూడా తాకలేరని హెచ్చరించారు.

## మహానందరెడ్డి కబడ్దార్.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

### ఎమ్మెల్యే దగ్గుపాటి అనుకుని ఉంటే నగరంలో స్వేచ్ఛగా తిరిగేవాడివా

### తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ సూటి ప్రశ్న

### నువ్వు ఒక రౌడీ షీటర్

### అందుకే పోలీసులు చట్టప్రకారం పిలిపించారు

### సూపర్ సిక్స్ సభ ద్వారా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత డబ్బుతో పరిహారం ఇచ్చాం




అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** తనకు హత్యకు కుట్ర పన్నారంటూ వైసీపీ నేత మహానందరెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తెలుగుయువత నాయకులు తీవ్రంగా స్పందించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహతో పాటు ఇతర నాయకులు మీడియాతో మాట్లాడుతూ మహానందరెడ్డి ఒక రౌడీ షీటర్ కాబట్టే ఆయన్ని పోలీసులు చట్ట ప్రకారం స్టేషన్ కు పిలిపించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే పోలీస్ స్టేషన్ కు ఎన్నిసార్లు వచ్చావో గుర్తు లేదా అంటూ నిలదీశారు. పోలీసులు నిన్ను స్టేషన్ కు పిలిపిస్తే.. దాని వెనుక దగ్గుపాటి ఉన్నారని.. హత్యకు కుట్ర చేస్తున్నారని చెప్పడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అనుకుని ఉంటే గత 15నెలలుగా నువ్వు నగరంలో స్వేచ్ఛగా తిరిగేవాడివా అని ప్రశ్నించారు. నీతో పాటు మీ అన్న ప్రసాద్ రెడ్డితో ఉన్న వ్యక్తిగత కక్షల వలన హత్య చేస్తే అందులో దగ్గుపాటి ఉన్నారని ఆరోపణలు చేశారన్నారు. అసలు ఈ కేసులో దగ్గుపాటి పాత్ర లేదని స్వయంగా న్యాయస్థానమే నిర్ధారించిందన్నారు. మరోవైపు హాఫ్ నాలెడ్జ్ తో మాట్లాడుతూ సూపర్ సిక్స్ బహిరంగసభ ద్వారా నష్టపోయామని మాట్లాడుతున్నావన్నారు. ఈ సభ నిర్వహించే ముందు పార్కింగ్ ఇతర అవసరాల కోసం స్థలం తీసుకుంటున్నప్పుడు.. అక్కడ పొలం, ఇతరత్రా ఏమైనా ఉంటే వాటికి అధికారుల ద్వారా ఎంత అవుతుందనేది అంచనా వేయించామన్నారు. ఆ లెక్క ప్రకారం రైతులకు ఎమ్మెల్యే దగ్గుపాటి 12లక్షల వరకు తన సొంత నిధులతో పరిహారం ముందే చెల్లించారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు నష్టం జరిగే పనులు ఎప్పుడూ చేయదన్నారు. ఈ రోజు నిన్ను పోలీసులు పిలిచారనే అక్కసుతో ఎమ్మెల్యే దగ్గుపాటి పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నాగార్జున, శివ, ఎస్టీ సెల్ నాయకులు జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి





పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** ప్రజా దర్బార్ లో భాగంగా ప్రజలతో ఎంపీ అవినాష్ రెడ్డి పులివెందుల్లోని పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నందు ప్రజలు అందించినటువంటి వివిధ వివిధ వినతులను స్వీకరిస్తూ పలు సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను అభిమాన నాయకునికి తెలియజేశారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు అనంతరంపార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి చక్రాయపేట మండలం చిలేకంపల్లి గ్రామం లో కూటమి నాయకుల దాడి లో గాయపడిన ఆదినారాయణ రెడ్డి ని పరామర్శించినారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ అధికారి ఎస్ సుభాష్ చంద్రబోస్ పై సస్పెన్షన్ను ఎత్తివేయాలని ప్రభుత్వానికి విన్నపం :: రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్)



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** అనంతపురం జిల్లా కేంద్రంలోని అనంతపూర్ క్లబ్ నందు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై ఫేస్బుక్లో పోస్టు చేసిన కారణంగా ప్రభుత్వం తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ సుభాష్ చంద్రబోస్ ని సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకమైన లేదా ఇబ్బంది కరం అనిపిస్తే ఆ అధికారిని పిలిచి మందలించి పంపించి ఉంటే బాగుండేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఎందుకంటే ప్రతి మనిషి తెలిసో, తెలియకో లేదా తన మనసుకు బాగుంది అనిపిస్తేనో ఇలాంటివి జరుగుతుంటాయి. ఏ ఉద్యోగి అయినా ఇబ్బంది పడడానికో లేదా నష్టపోవడానికి సిద్ధపడరు. ఏ ప్రభుత్వం వచ్చినా ఉద్యోగులు తమ హక్కులను కాపాడుకుంటూ తమ విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉంటారు. ఆ అధికారి తనకున్న ఆలోచనను సోషల్ మీడియాలో తెలియపరచడం జరిగింది. తప్పు చేయని వాళ్ళు ఈ లోకంలో ఎవరు ఉండరనేది అందరి భావన. కాబట్టి ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఉద్యోగస్తులు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తారని విన్నవిస్తున్నాము. ఇకనుంచి బడుగు బలహీన వర్గాల కు చెందిన ఉద్యోగస్తులు ఎవరు కూడా ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మానవతా దృక్పథంతో వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాం.


## " స్వస్థనారి స్వశక్తి పరివార్"అభియాన్ పేదలకు వరం

### సీతంపేట బ్యాక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాస్



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** నాణ్యమైన అత్యంత ఖరీదైన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను సైతో గ్రామీణ ప్రాంతాల్లో స్థనారి స్వశక్తి పరివార్"అభియాన్ కార్యక్రమం ద్వారా అందిస్తుందని పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సీతంపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి వీర వెంకట సత్యనారాయణ అలియాస్ శ్రీను అన్నారు. . బుధవారం పెరుగు గూడెం గ్రామంలో వైద్య శాఖ అధికారులు తో కలిసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఎన్సీడీ స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ సంరక్షణ మరియు తల్లి రక్షణ (ఎం సి పి )కార్డ్ టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్ మరియు మాసిక పరిశుభ్రత, ఆయుష్మాన్ భారత్ పి ఎంజెఏ వై, పోషణ ,క్షయ వ్యాధి మహిళల కోసం హెల్త్ చెకప్ ల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతునూరు వైద్యాధికారిని డాక్టర్ చైతన్య ఎంపీహెచ్వో ప్రభాకర్ రావు హెల్త్ సూపర్వైజర్ హరి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జనసేనమండలనేత కొండేటి హనుమంతు జన్మదిన వేడుకలు



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** గోపన్నపాలెం గ్రామ సర్పంచ్ గా మీసేవ నిర్వాహకుడిగా సమాచార సంఘం జిల్లా కార్యదర్శిగా స్వచ్ఛంద సంస్థ అధినేతగా దాతగా కొండేటి హనుమంతు చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొండేటి హనుమంతును అభినందించారు. జనసేన పార్టీ దెందులూరు మండల నేత గోపన్నపాలెం గ్రామం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు జన్మదిన వేడుకలు గోపన పాలెం గ్రామంలో టీడీపీ జనసైనికులు నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు జన్మదిన సందర్భంగా పలువురు విద్య వైద్య వ్యాపార ఆధ్యాత్మిక మౌలిక వసతులు కల్పన రంగాల ప్రతినిధులతో పాటు టిడిపి జనసేన భాజపా నాయకులు కేక్ కట్ చేసి కొండేటి హనుమంతుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

### జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

### సింగిల్ డెస్క్ పోర్టల్ పెండింగ్ అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించండి





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. పెట్టుబడి రాయితీ కింద 7 పరిశ్రమలు రూ. 196.14 లక్షలు, వడ్డీ రాయితీ కింద 1 యూనిట్లకు రూ. 6.46 లక్షలు మరియు విద్యుత్ రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 5.41 లాక్స్ మరియు స్టాంప్ డ్యూటీ రింబర్స్మెంట్ ఫర్ వన్ ఇండస్ట్రీ %=o%. 1.65 లాక్స్ మంజూరు చేశారు. జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులును విజయవంతగా నిర్వయించాలని కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. స్వయం ఉపాధి పథకాలకు శిక్షణలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారత ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లాలో కొత్త క్లస్టర్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అమలులో ఉన్న పెద్ద మరియు మెగా పరిశ్రమల యూనిట్ల విజయవంతమైన గ్రౌండింగ్ కోసం వాటితో పర్యవేక్షణ మరియు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలి

గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలి.

బొకేలు వద్దు - పూల మొక్కలు ముద్దు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ౹–





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించి జిల్లాను గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం కొత్తచెరువు మండలం జానకి రామయ్య కాలనీ నందు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటే అంకురార్పణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో విరివిగా మొక్కలు నాటాలని బాధ్యతగా వాటిని సంరక్షించి చెట్లు అయ్యేంతవరకు దత్తత చేసుకోవాలని అన్నారు. తొలుత భగవాన్ శ్రీ సత్య సాయి చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. అనంతరం కోటి మొక్కలు నాటే అంకురార్పణ కార్యక్రమానికి తొలుత కలెక్టర్ వృద్ధురాలు అయినా వెంకట లక్ష్మమ్మ ఆధీనంలో ఉన్న భూమిలో మొక్కలు నాటించి ప్రారంభించారు. అలాగే ఈ ప్రాంతానికి వెంకట లక్ష్మమ్మ తోట పేరుతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్రీ డీఎఫ్ఓ శ్రీనివాసులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఇంచార్జ్ పిడి శ్రీలక్ష్మి, ఏపీడి జ్యోతి, జడ్పీ డిప్యూటీ సీఈవో జె వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో నటరాజ్, ప్లాంటేషన్ మేనేజర్ వెంకప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ని కలిసిన కడప గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల జేఏసీ కమిటీ



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** కడప జిల్లా ఎస్పీ ని కడప గ్రామ వార్డు సచివాల ఉద్యోగుల జేఏసీ కమిటీ బుధవారం కలవడం జరిగింది. మహిళా పోలీసుల సమస్యలు వాళ్ల సంబంధించిన అనేక సమస్యల మీద ఎస్పీ కి తెలియజేయడం జరిగింది. ఇందుకు ఎస్పీ అన్ని విషయాలు కనుక్కొని వాటికి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సమావేశంలో కడప జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ కమిటీ సభ్యులు చిన్న మస్తాన్ ,లక్ష్మణ్, కన్వీనర్ మస్తాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్ఓ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో 62వ జాతీయ పాఠశాలల పండుగ




పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారు అఖిలభారత పాఠశాలల పండుగను పులివెందులలోని ఐఎస్టిపి ఆవరణలో ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దాదాపు పది రాష్ట్రాల నుంచి 150 మంది చిన్నారులు వివిధ రకాల లో పోటీలలో పాల్గొననున్నారని, యుఎస్ఓ ఆలోచనలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న చిన్నారుల్లో విద్యతో పాటు నిగూఢమైన సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీస్తూ ప్రపంచ వేదిక పైన భారతీయ విద్యార్థులను ఉంచాలనేటటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వేదిక ద్వారా చిన్నారులు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను మిగతా రాష్ట్రాలు చిన్నరులతో పంచుకుంటూ భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయతను ఉట్టిపడేలా నాలుగు రోజులు ఇక్కడ కలిసి ఉండబోతున్నారు.ఈ కార్యక్రమంలో మొదటి రోజు 26 జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ముగింపు రోజున శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, పీజీ కురియన్ యుఎస్ఓ అధ్యక్షులు మరియు మాజీ రాజ్యసభ డిప్యూటీ స్పీకర్, శశిభూషణ్ రెడ్డి బిజెపి అధికారికా రాష్ట్ర అధికారిక ప్రతినిధి, ఎస్పీ నచకేత్ అలాగే యుఎస్ఓ సెక్రటరీ జనరల్ నినాజైన్ పాల్గొని పోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఓ ట్రెజరర్ విజయ్ కుమార్, మెహ్రా తో పాటు జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుల నుండి భాను ప్రకాష్ మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను ఉపేక్షించకండి

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కోలా ప్రసాద్



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** దళితులపై దాడులను ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వ నాథ్ తో మర్యాదపూర్వక భేటీలో దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగినటువంటి పలువురు ఎస్పీల సాధారణ బదిలీల్లో భాగంగా కడప ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినటువంటి నచికేత్ విశ్వనాథ్ తో ఆయన కార్యాలయంలో డాక్టర్ కోలా ప్రసాద్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గుర్తుతెలియని వ్యక్తులు ఏసుప్రభు విగ్రహాలు, పగలగొడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దళితులపై కూడా దాడులు జరగడం దారుణమని వాటిని అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించి సామాన్య ప్రజల ఆలోచనలను అందిపుచ్చుకొని చట్టాలను అమలు చేయాలని ఆకాంక్షించారు.


## 9 మంది తమిళనాడు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

## రూ.34.40 లక్షల విలువైన 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్..



అన్నమయ్య జిల్లా, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లె మండలం మాచిరెడ్డిపల్లి అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నారని సమాచారం అందింది. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, %=ాఖీ% సీఐ మధు, కలికిరి సీఐ అనిల్, టి. సుండుపల్లె పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తొగురుపల్లి క్రాస్ వద్ద ఎర్రచందనం దొంగల కోసం కాపు కాశారు. ??ఈరోజు (24.09.2025) ఉదయం 5:30 గంటల సమయంలో మాచిరెడ్డి పల్లె వైపు నుండి ఒక కారు రాగా, దొంగలు మామిడి తోట నుండి ఎర్రచందనం దుంగలను కారులో లోడ్ చేయడానికి ప్రయత్నించారు. కాపు కాసిన పోలీసులు వారిని అడ్డుకోవడానికి ముందుకు వెళ్ళగా, కొంతమంది కారులో ఎక్కి పోలీసులను ఢీకొట్టే ప్రయత్నం చేసి తప్పించుకున్నారు. 9 మందిని పోలీసులు వెంటాడి పట్టుకొని అరెస్ట్ చేశారు. మొత్తం 12 ఎర్రచందనం దుంగలు (344 కిలోలు) %-% రూ.34,40,000/- విలువ గలవి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన తమిళ ముద్దాయిలు.. బాకియరాజ్ అన్నామలై %-% నాచమలై గ్రామం, తిరువన్నామలై జిల్లా రజిత్ కుమార్ గోవిందన్ %-% కుంబలమరత్తూర్, తిరువన్నామలై జిల్లా సామినాధన్ జి %-% వోడమంగళం, తిరువన్నామలై జిల్లా సురేష్ కుమార్ శివ కుమార్ %-% పదురి గ్రామం, తిరువన్నామలై జిల్లా ??దురైసామి ఆర్ %-% కురనూర్ గ్రామం, వేలూరు జిల్లా రాజా మణి %-% కనిసాయిపుతూర్ గ్రామం, వేలూరు జిల్లా పరశాంత్ చంద్రన్ %-% నెక్కిని గ్రామం, వేలూరు జిల్లా రాజా విజయ కుమార్ %-% నెక్కిని గ్రామం, వేలూరు జిల్లా తిరుమలై చిన్నయాన్ (26 ఏళ్లు) %-% ఉరగౌండనూర్ గ్రామం, తిరువన్నామలై జిల్లా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ.... అరెస్టయిన ముద్దాయిలు ఇచ్చిన సమాచారంతో ఇంకా కొంతమంది స్మగ్లర్లు పారిపోయినట్లు తెలిసింది. వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఎర్రచందనం వంటి విలువైన వనరులను అక్రమంగా రవాణా చేయడం, దోపిడి చేయడం కఠిన నేరం. మేము ఈ రకమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పట్టుదలతో చర్యలు తీసుకుంటున్నాం. ఏవరైనా వ్యక్తులు ఎర్రచందనం లేదా ఇతర అటవీ వస్తువులను అక్రమంగా తరలిస్తే, కఠిన చట్టం వర్తింపబడుతుంది, కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల సహకారం చాలా ముఖ్యం %-% ఈ రకమైన స్మగ్లింగ్ కార్యకలాపాలను చూసినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలి. మన వనరులను రక్షించడం, నేరాలకు అవకాశాలు ఇవ్వకుండా చేయడం మనం కలసి చేసే బాధ్యత. ప్రజల భద్రత, ప్రకృతి వనరుల రక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. కాబట్టి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



ప్రశంసలు??

తమిళ స్మగ్లర్లను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఆర్ ఎస్ టి ఎఫ్ బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పర్యావరణహితంగా ఉత్సవాలను నిర్వహించేందుకు కృషి చేయాలి

దేశ విదేశాల నుంచి ప్రముఖులు, భక్తులు రానున్నారు

భద్రత, వసతులు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రణాళిక బద్ధ ఏర్పాట్లు

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. పర్యావరణహితంగా ఉత్సవాలను నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జేసీ అభిషేక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, శ్రీ సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

### కలెక్టర్ మాట్లాడుతూ -

ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, రాష్ట్రం గర్వపడేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. రోజువారీ భక్తుల రాకపోకల అంచనాలు వేసి, అవసరమైన వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. భక్తులు రాష్ట్రం, పొరుగు నగరాలు మాత్రమే కాకుండా దేశ, విదేశాల నుండి కూడా వస్తారని, రవాణా, వసతి ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.

### వసతులు, పారిశుద్ధ్యం:

తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధి దీపాలు, డస్ట్‌బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు, ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీ, పంచాయతీల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా 24/7 విధుల్లో ఉంచాలని ఆదేశించారు.

### రవాణా, రోడ్లు:

బెంగళూరు పుట్టపర్తి రహదారులు గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా పెనుకొండ కొత్తచెరువు, బ్రాహ్మణపల్లి ఏనుములపల్లి మార్గాలను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీకి ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ సౌకర్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

### భద్రతా ఏర్పాట్లు:

భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రదేశాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పటిష్టమైన పహారా కోసం స్పష్టమైన కార్యాచరణ ఉండాలని చెప్పారు. వాటర్ పాయింట్లు ఏర్పాటు చేసి, సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు.

### పర్యావరణ పరిరక్షణ:

ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలన్నారు. అక్టోబర్ 2 నుంచి ప్లాస్టిక్ నిషేధం అమలులోకి వస్తుందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని, పేపర్ ప్లేట్లు, అరటి ఆకులు, క్లాత్ బ్యాగులు వినియోగంపై వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్ల పక్కన గ్రీన్, రెడ్ డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. హెల్త్ క్యాంపులు, అదనపు ఆర్టీసీ బస్సులు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు.సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ %-% ఉత్సవాల భద్రత కోసం సమగ్ర సెక్యూరిటీ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, అత్యవసర వాహనాలు, సీసీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీములు పర్యవేక్షణ చేస్తాయని వివరించారు.అంతకుముందుగా జేసీ అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శత జయంతి వేడుకల ఏర్పాట్లపై వివరించారు.ఈ సమావేశంలో ఆర్డీవో సువర్ణ, ట్రస్టు సభ్యులు చలం, డాక్టర్ నారాయణ్ కే. ప్రభు, రామేశ్వర్ ప్రిస్టీ, రాజేష్ దేశాయ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబానికి మహిళ వెన్నెముక లాంటిది.

వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలి.

వైద్య శిబిరాల ద్వారా అవగాహన పొందాలి.

జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్–





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** ప్రతి మహిళ కుటుంబానికి వెన్నెముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, ఆ ఊరు, ఆ మండలం, ఆ జిల్లా, ఆ రాష్ట్రం, ఆ దేశం సుఖ సంతోషాలతో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి " స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకు రెండు లేక మూడు వైద్య శిబిరాలను నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ మారు ప్రత్యేకతగా దేశ ప్రధానమంత్రి " స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కుటుంబానికి మహిళ వెన్నెముక లాంటిదని అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే తన కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని అలాగే మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది, ఊరు బాగుంటుంది, జిల్లా బాగుంటుంది, రాష్ట్రం బాగుంటుంది, దేశం కూడా బాగుంటుందని అన్నారు. మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలని అన్నారు. వైద్య శిబిరాలు ఆరోగ్యాలు సరిగా లేనప్పుడు వారు మాత్రమే వస్తారని అలా కాకుండా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రొమ్ము క్యాన్సర్ రాకుండా ఏం చర్యలు తీసుకోవాలి, గైనిక్ సమస్యలు రాకుండా ఏమి చర్యలు తీసుకోవాలి, టీబి, మధుమేహ వ్యాధి తదితర రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పూర్వికులు గతంలో ఆరోగ్యకరమైన రాగిసంకటి, జొన్న సంకటి తదితర ఆహారాన్ని తీసుకునేవారని ఆరోగ్యంగా ఉండే వారిని అన్నారు. ప్రస్తుతం మనలో ఆహార అలవాట్లు మారాయని, కష్టపడడం కూడా తగ్గిపోయిందని, అందువల్ల రోగాలు కూడా పెరిగిపోవడం జరుగుతోందని అన్నారు. మనమందరం మంచి లైఫ్ స్టైల్ ను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఏ రోగాలు రాకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలన్న మెడికల్ క్యాంపు ల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. మెడికల్ క్యాంపు లందు ప్రివెన్షన్ ఫోకస్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య శ్రీ సత్య సాయి జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చివరిగా కలెక్టర్ వెలుతు వృద్ధురాలితో మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేసుకున్నారా?, ప్రస్తుతం ఎలా ఉంది?, డాక్టర్లు చూస్తున్నారా?, అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే త్వరలో కంటికి సంబంధించిన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అప్పుడు ప్రత్యేకంగా కంటి పరీక్షలు చేయడం జరుగుతాయని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజా బేగం, డి సి హెచ్ ఎస్ మధుసూదన్, డాక్టర్ అశ్వత్ కుమార్, డాక్టర్ జాయిలీ వెస్లీ, డాక్టర్ భార్గవ్, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ హారిక, డాక్టర్ జయశ్రీ , ఎంపీడీవో నటరాజ్ వైద్యులు వైద్య అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

బీసీ యువతకు ఏటా ఉచిత డీఎస్సీ శిక్షణ

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి...

స్కోచ్ అవార్డుతో మరింత పెరిగిన బాధ్యత

జగన్ బీసీల ద్రోహి : మంత్రి సవిత మండిపాటు

మంత్రి సవితను ఘనంగా సత్కరించిన కార్పొరేషన్ చైర్మన్లు





అమరావతి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** అమరావతి : జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికనుగుణంగా బీసీ యువతకు కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించిన నేపథ్యంలో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను వివిధ బీసీ సంక్షేమ సంఘాల కార్పొరేషన్ చైర్మన్లు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, అన్ని రంగాల్లో వెనుబడి ఉన్న బడుగు, బలహీన వర్గాల ఉన్నతి కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారన్నారు. ఆయన బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబు కూడా బీసీల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేశామన్నారు. సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు కూడా ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పోటీ పరీక్షల శిక్షణ సత్ఫలితాలిచ్చిందన్నారు. మెగా డీఎస్సీలో 246 మంది బీసీ బిడ్డలు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారన్నారు. మరెంతో మంది ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేసిన ఉచిత శిక్షణకు గానూ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించిందన్నారు.

### త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు

జనాభా దామాషా పద్ధతి ప్రకారం వెనుకబడిన తరగతులకు స్వయం ఉపాధి యూనిట్లు కేటాయించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల జరిగిన బీసీ మంత్రుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని, ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు.

### ఏటా ఉచిత డీఎస్సీ కోచింగ్

ఏటా డీఎస్సీ నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. డీఎస్సీకి సిద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రణాళికలు



సైతం సిద్ధం చేశామన్నారు. అన్ని పోటీ పరీక్షలకు కూడా ఉచిత శిక్షణ అందజేయాలని నిర్ణయించామన్నారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవనం నిర్మించనున్నామన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం...

సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు. తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచితంగా మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామన్నారు. బీసీల అభ్యున్నతికి అందజేసే పథకాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధించగలమన్నారు.

### బీసీ ద్రోహి జగన్

అయిదేళ్ల పాలనలో జగన్ అసమర్థ నిర్ణయాల కారణంగా



ఎక్కువగా నష్టపోయింది బీసీలేనని మంత్రి సవిత వెల్లడించారు. బీసీలను జగన్ ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాడన్నారు. బీసీల ద్రోహి జగన్ అని మంత్రి సవిత మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవం కోసం బీసీ రక్షణ యాక్ట్ రూపొందిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం మేర రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీలంటేనే టీడీపీ అని, టీడీపీ అంటేనే బీసీలని అన్నారు. అనంతరం స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ కార్పొరేషన్ చైర్మన్లు మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంక్షేమ సంఘాల చైర్మన్లు అబద్ధయ్య, వీరంకి గురుమూర్తి, రోణంకి కృష్ణమూర్తి, ఆకాశపు స్వామి, వెంకటరమణప్ప, వెంకటలక్ష్మి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, డూండీ రాకేశ్ సహా పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి

ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి వినతి పత్రం అందించిన డ్రైవర్లు

జయహో రథసారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్"

కడప జిల్లా ఇన్చార్జి కంబటి హరిబాబు





పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన డ్రైవర్లకు సంబంధించినటువంటి హామీలను తప్పక అమలు చేయాలని "జయహో రథసారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" కడప జిల్లా ఇన్చార్జి కంబటి హరిబాబు పేర్కొన్నారు.బుధవారం ఉదయం పులివెందులలో కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి,వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి నీ కలిసి డ్రైవర్లకు ఉన్న పలు సమస్యలను వివరిస్తూ సంబంధిత అర్జీని ఇవ్వగా ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తమ పార్టీ డ్రైవర్ల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు.అనంతరం జయహో రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కడప జిల్లా ఇన్చార్జ్ హరిబాబు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నేడున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రవాణా కార్మికులకు సంబంధించినటువంటి పలు హామీలు ఇచ్చి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని,అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న భారీ వాహనాలు నడిపే ఏ ఒక్క డ్రైవర్ కూడా న్యాయం చేయలేదన్నారు.నేడున్న సమాజంలో అత్యవసర నిత్యవసర సరుకులు సరఫరా చేసే హెవీ డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని తమకు మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలలో ఈ అంశాలు ఉన్నాయని వాటిలో డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు,ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్,విద్యా రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామనీ, ప్రతి డ్రైవర్ ను ఓనర్ చేసే విధంగా 4 లక్షల రూపాయలు సబ్సిడీ ఇచ్చి,5 శాతంతో మంజూరు చేస్తామన్నారు, బ్యాడ్జి కలిగిన ప్రతి ఆటో డ్రైవర్,టాక్సీ డ్రైవర్ తోపాటు హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి రూ.15000/- ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి మీరు కేవలం సొంత ఆటో కలిగిన డ్రైవర్లకు మాత్రమే15 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించడం కూటమి మోసాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు. అంతేకాకుండా చంద్రన్న బీమా మరలా తీసుకొచ్చి 10 లక్షల ప్రమాదమ బీమా అందిస్తామనీ ప్రబల్బలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా రవాణా రంగ కార్మికులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఈ కూటమి నాయకులంటూ మండిపడ్డారు ఇకనైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలా కాని పక్షంలో జయహో రథసారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు,ర్యాలీలతో పాటు రాష్ట్ర బంద్ కూడా పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు.

## పెద్దమ్మ ఆలయానికి అనీల్ కుమార్ రెడ్డి ప్లేట్లు వితరణ



కూడేరు, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** గార్లదిన్నె మండలం యరగుంటకు చెందిన నేత్ర ఎరువుల దుకాణం యజమాని అనిల్ కుమార్ రెడ్డి బుధవారం కూడేరు మండలం కమ్మూరులో ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మ మారమ్మ ఆలయానికి భోజనం చేసే 200 ప్లేట్లను వితరణ చేశారు. సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులకు అనిల్ కుమార్ రెడ్డి ప్లేట్లను అందజేశారు భక్తుల సౌకర్యార్థం ప్లేట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో ఎక్కులూరి పెద్ద రంగారెడ్డి. రాము.రమేష్.రెడ్డి నరసింహులు. పల్లె నారాయణస్వామి. బండి రామాంజనేయులు.శ్రీనివాస్ నాయుడు.షణ్ముఖ. వంట మాస్టర్ ఈశ్వరయ్య. ఎర్రపురెడ్డి.అనిల్ కుమార్.దాసరి గణేష్. గోవిందు. పోలయ్య. బెలూగూరి కృష్ణమూర్తి. కుమ్మరి ధనుంజయ. కుమ్మరి బసప్ప పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావంతో ముందుకు సాగాలని, పరిశుభ్రత పాటిస్తూ ఇతరులకు సహాయం చేయాలని సూచించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాలనారాయణ మాట్లాడుతూ దేశ పురోగతికి ప్రతి విద్యార్థి తనవంతు సేవ చేయాలని,ఒకరికి మరొకరు సహకరించుకోవడం మానవతా అని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ సమాజం అవసరాలు,సమస్యలను గుర్తించి ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొని సహాయపడాలని వివరించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ టు కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావము విధులు సోదాహరణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి అమ్మవారి దీక్షా దుస్తుల్లో హాజరైన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

### ఎమ్మెల్యే బాలకృష్ణ తో మాటామంతి









అమరావతి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** అసెంబ్లీకి అమ్మవారి దీక్షా దుస్తుల్లో హాజరైన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు... నవరాత్రుల సదర్భంగా రోజుకో రంగు దుస్తుల్లో అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయం తీసుకోగా.. ఈరోజు అన్నపూర్ణాదేవి అలంకారం సందర్భంగా నీలం రంగు దుస్తులు ధరించిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. అసెంబ్లీలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ని తోటి మహిళా ప్రజాప్రతినిధులతో కలసిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ.

## నీలాంబరి రూపంలో పెద్దమ్మ మారమ్మ దేవతలు



కూడేరు , **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మ మారెమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా మూడవరోజు బుధవారం పెద్దమ్మ మారెమ్మ దేవతలు నీలాంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు .ఆలయ అర్చకులు పెద్దమ్మ మారెమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించే విశేషంగా అలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని ముక్కలు తీర్చుకున్నారు

## కూడేరులో అన్నపూర్ణ దేవి రూపంలో సుంకులమ్మ దేవి



కూడేరు , **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** కూడేరులో ప్రసిద్ధిగాంచిన సుంకలమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మూడవ రోజు బుధవారం అన్నపూర్ణ దేవి రూపంలో సుంకలమ్మ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితుడు భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి సుంకులమ్మ దేవిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు

## నూతన ముఖద్వార నిర్మాణానికి పూజలు




సింహాద్రిపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** సింహాద్రిపురం మండలం నిడివెలగల ఆంజనేయ స్వామి ఆలయం మరియు హిమంకుంట్ల క్రాస్ రోడ్డు నందు రూ 5 లక్షల వ్యయంతో ముఖద్వారానికి బుధవారం ఆలయ ధర్మకర్త సాకం లక్ష్మీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 అడుగుల ఎత్తులో 50 అడుగులు వెడల్పు 3 అడుగుల పొడవు తో ఆధ్యాత్మికత ఆధునికత శోభించేలా ఆర్చి నిర్మాణం పూర్తి చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సాకం కమలనాథరెడ్డి కుటుంబ సభ్యులు మీడియా ఇన్చార్జీ యాగంటి బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులను పురస్కరించుకుని ఉభయదారులచే వివిధ హోమాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, దుద్దే కుటుంబ సభ్యులు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** పులివెందుల పట్టణ పరిధిలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం ఉదయం ఉభయదారులచే విశేష పూజల్లో భాగంగా గణపతి హోమం ధన్వంతరి హోమం మరియు నవగ్రహ హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, దుద్దే పుల్లయ్య సతీమణి కుమారి, పెద్ద వెంకటసుబ్బయ్య త్రివేణి కుమార్ మరియు శ్రీనివాసులు తదితర ఉభయదారులచే వేద పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరుగుతుందని, వాటిలో భాగంగా సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో హోమ పూజ కార్యక్రమాలు అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తున్నారని, అమ్మవారి ఆశీస్సులు దీవెనలు కలగాలని ప్రతి కుటుంబంలోనూ సుఖశాంతులు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటూ హోమ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా మహోత్సవాల్లో ప్రతిరోజు నిర్వహించు అమ్మవారి ఒక్కొక్క రూపాలను ప్రతిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకుని వాసవి కన్యకా పరమేశ్వరి దీవెనలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆర్య వైశ్యులు ఆర్యవైశ్య సంబంధిత విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పంచితే కఠిన చర్యలు తప్పవు!

### జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరిక..



అన్నమయ్య జిల్లా, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** నేటి ప్రపంచంలో సోషల్ మీడియా మన జీవితాల్లో భాగమైపోయింది. మంచి విషయాలను పంచుకోవడానికి, దూరంగా ఉన్న మిత్రులు%-%బంధువులను దగ్గర చేయడానికి ఇది ఒక అద్భుత వేదిక. కానీ%ొ% అదే వేదికను కొంతమంది అవాస్తవాలు, పుకార్లు, విద్వేషపూరిత పోస్టుల కోసం వాడుతుండటమే శాంతి భద్రతలకు భంగం కలిగిస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, ప్రజలను హెచ్చరిస్తూ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. "సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు." "ఒక వేళ మీ గ్రూపుల్లో ఫేక్ న్యూస్ లేదా పుకార్లు వస్తే, గ్రూప్ అడ్మిన్‌లపైనా చర్యలు తీసుకుంటాం." "కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేలా పోస్టులు పెట్టకండిబీ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించవద్దు." "మహిళలు, చిన్నారులపై అసభ్యకర పోస్టులు, ఫోటో మార్ఫింగ్ చేసినా సహించం." జిల్లా స్థాయిలో సైబర్ క్రైమ్ సి.ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు. సాంకేతిక పరిజ్ఞానంలో నిపుణులైన సిబ్బంది 24 గంటలు 7 రోజులు పర్యవేక్షణ చేస్తారు. ఫేక్ అకౌంట్స్ నుంచి వచ్చే పోస్టులు, అనుచిత కంటెంట్ అన్నీ తక్షణమే గుర్తించి చర్యలు తీసుకుంటారు. "సోషల్ మీడియాను పాజిటివ్ విషయాల కోసం వాడండి. మంచి ఆలోచనలు, స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకోండి." "ఫేక్ అకౌంట్స్ ప్రారంభించి సమాజంలో కలహాలు రేపేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు." "అనాలోచితంగా పోస్టులు పెడితే, అది మీ సమాజం, మీ కుటుంబం, మీ భవిష్యత్తుకే ముప్పు తెస్తుంది." "ముఖ్యంగా యువత తమ విలువైన సమయాన్ని వృథా చేయకుండా, సోషల్ మీడియాను లక్ష్య సాధనకు వినియోగించుకోవాలి." ఫిర్యాదు చేయడానికి తప్పుడు సమాచారం ఎవరైనా పోస్ట్ చేసినా, ఇబ్బందులు కలిగించినా వెంటనే ఈ మెయిల్‌కి సమాచారం ఇవ్వండి: సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించండి. శాంతిభద్రతలకు భంగం కలిగించే పోస్టులు పెట్టేవారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా కఠిన చర్యలు తప్పవని నెటిజన్లను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్, సోషల్ మీడియా సీఐ ఎస్. మహమ్మద్ అలీ, టెక్నికల్ అనాలసిస్ వింగ్ ఆర్ఐ టి. జాన్ జోషఫ్, సోషల్ మీడియా, సైబర్ సెల్ మరియూ టెక్నికల్ అనాలసిస్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధాల గది, కార్యాలయాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.

### జిల్లా ఎస్పీ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లోని ముఖ్యమైన విభాగాలను సందర్శించారు:





అన్నమయ్య జిల్లా, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** ఆయుధాల గది, స్టోర్ రూమ్,అడిషనల్ ఎస్పీ, ఏఆర్ డిఎస్పీ, ఆర్ఐ అడ్మిన్, ఆర్ఐ వెల్ఫేర్, ఏంటిఓ, స్పెషల్ బ్రాంచ్, డిసీఆర్బీ, సైబర్ సెల్, ఐటీ కోర్ టీమ్, స్పెషల్ పార్టీ, మహిళా పోలీస్ స్టేషన్, ట్రిబుల్ సీ, కమ్యూనికేషన్, అడ్మినిస్ట్రేషన్, హోంగార్డ్స్ కార్యాలయాలను సందర్శించారు. బెల్ ఆఫ్ ఆమ్స్ లో గల ఆయుధాల సంఖ్య, రకాలు, మందుగుండు సామాగ్రి, స్టోర్ రూమ్‌లో గల అత్యవసర సామాగ్రి వంటి అన్ని అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఆయుధాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, విధులను బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. డయల్%-%112 కంట్రోల్ రూమ్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. సీసీటీవీ కెమెరాలు ఎక్కడ పని చేస్తున్నాయి..? ఎక్కడ పనిచేయడం లేదు..? పనిచేయని వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. డయల్%-112 ఒ% శక్తి యాప్ ద్వారా వచ్చే కాల్స్ వెంటనే సంబంధిత అధికారులకు చేరవేయాలని, ఎటువంటి జాప్యం జరగరాదని స్పష్టం చేశారు. సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని, నిరంతరం అప్రమత్తంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని హెచ్చరికలు జారీ చేశారు. బీట్ వ్యవస్థ, హైవే మొబైల్, విహెచ్ ఎఫ్ సెట్ మానిటరింగ్ విధానాలను పరిశీలించారు. ఇటీవల సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా ఛేధించిన కేసులను సమీక్షించి, నేర నిరోధం, ట్రాఫిక్ నియంత్రణలో ఇంకా మెరుగైన పనితీరుకు కృషి చేయాలని సూచించారు.

**సిబ్బందికి జిల్లా ఎస్పీ స్పష్టమైన సందేశం:**

సమయపాలన తప్పనిసరి.. విధుల్లో అలసత్వం సహించబడదు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, అప్రమత్తంగా పనిచేయాలన్నారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తిస్తామన్నారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. ఈ సందర్భనలో జిల్లా ఎస్పీ గారి వెంట ఏఏఓ జె.త్రినాథ సత్యం, ఎస్బి సీఐ పి.రాజా రమేష్, డీసీఆర్బీ సీఐ యం.తులసిరామ్, క్రైమ్ సీఐ యం. చంద్రశేఖర్, టాస్క్ ఫోర్స్ సీఐ టి. మధు, సైబర్ సెల్ %ఒ% సోషల్ మీడియా సీఐ ఎస్. మహమ్మద్ అలీ, టెక్నికల్ అనాలసిస్ వింగ్ ఆర్ఐ టి. జాన్ జోషఫ్, యంటీఓ ఆర్ఐ యం. పెద్దయ్య, యస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్
- ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి
- నేటి ట్రెండ్ కు అనుగుణంగా చేనేత దుస్తుల తయారీ
- నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో చేనేతలకు శిక్షణ
- పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన : మంత్రి సవిత



అమరావతి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** అమరావతి : హిందూపురంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణిచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనున్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

**పట్టు సాగు పెంచేలా చర్యలు**

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే, ఏపీ జెన్కో, ఏపీఐఐసి, ట్రాన్స్ కో, సోలార్ పార్కులు, నేషనల్ హైవే 544డి పేజ్ 1, 2, నేషనల్ హైవే 42, 67, ఆర్.అండ్.బికి సంబంధించి చేపట్టాల్సిన భూసేకరణ, భూ బదలాయింపులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాడిపత్రి పరిధిలోని తలారి చెరువు, ఆలూరు పరిధిలో సోలార్ పార్క్ కి సంబంధించి తహసిల్దార్, జెన్కో వారు ఇద్దరూ కలిసి డీకేటి నివేదికను గురువారంలోగా అందించాలన్నారు. ఏపీఐఐసీ పరిధిలో రాప్తాడు ఎంఎస్ఎంఈ పార్కుకు సంబంధించి ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్, ఆర్డీఓలను ఆదేశించారు. నేషనల్ హైవే అథారిటీకి సంబంధించి పిపిటి ద్వారా ఎక్కడెక్కడ ఎంతెంత పని పూర్తి అయ్యింది అనేది సమీక్షించడం జరిగింది. - ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, తిప్పేనాయక్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్, ఆయా శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ తల్లి




**కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 24: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణం పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో మూడవన రోజు అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వియుజ శుద్ధ తదియ మూడవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం పట్టు వస్త్రాలంకరణ, ధూప దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు మూడవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మని దర్శించుకున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ






విజయవాడ, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** దసరా మహోత్సవాల సందర్భంగా ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శించుకున్నాను. ప్రతీ ఏడాది శరన్నవరాత్రుల్లో అమ్మవారు వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ రోజు అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనం ఇవ్వడం ద్వారా భక్తులందరికీ శాంతి, ఐశ్వర్యం, సిరిసంపదలను ప్రసాదిస్తారని విశ్వాసం. భక్తులందరిపై అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

## వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

### మూడవరోజు అర్ధనారీశ్వర అలంకారంలో వాసవి మాత



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** పులివెందుల పట్టణ పరిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా మూడవరోజు రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారు అర్ధనారీశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే గణపతి హోమం నవగ్రహ హోమాలు మరియు విశేష పూజల అనంతరం సాయంకాల సమయాన అర్ధనారీశ్వర దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేయగా భక్తులు వాసవి మాత నామస్మరణతో పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

## జిల్లా ఎస్పీ ని కలిసిన పాస్టర్ అసోసియేషన్ సభ్యులు




పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 24:** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ను బుధవారం కడప కార్యాలయంలోపులివెందుల అలయన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు ప్రశాంత్ , ఉపాధ్యక్షులు ఉదయ్ కిరణ్ , బ్రదర్ అశోక్ , బ్రదర్ డేవిడ్ , జాయింట్ సెక్రటరీ క్రాంతి కుమార్ లు కలసి ఆయనను దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని సర్వ మతాల ఔన్నత్యాలను ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## పోలీస్ స్టేషనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్



శ్రీ సత్య సాయి జిల్లా, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** పెనుగొండ సర్కిల్ పోలీస్ స్టేషన్ సోమిందేపల్లి, పరిగి పోలీస్ స్టేషనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్.. పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ కౌంటర్ ,రికార్డుల నిర్వహణ, లాకప్ గదులు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ట్రాఫిక్ నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలు, ద్విచక్ర వాహనాల యొక్క కేసు వివరాలను ఆరా తీశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ లకు సంబంధించిన ఫైళ్లను మరియు పలు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు పరిస్థితులను ,రికార్డులను క్షుణంగా తనిఖీ చేశారు. డయల్ 100,112 కి వచ్చే కాల్స్ కి కాలర్ దగ్గరికి వెళుతున్నారా లేదా అని సిబ్బంది ద్వారా ఆరాతీశారు. స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల గురించి అడిగితెలుసుకొవడంతో పాటు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్ కేసులు ఛేదన, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టాలన్నారు. చోరీలు జరగకుండా రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేసి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ సిబ్బంది యొక్క విధులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని మహిళలు, బాలికల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ప్రజల్లో పోలీస్ శాఖ పై నమ్మకం పెంచే విధంగా పోలీస్ సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట పెనుగొండ సీఐ రాఘవన్ , ఎస్సైలు వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

## గ్రామీణ భారత్ మహోత్సవం

### ఉత్పత్తిదారులచే నేరుగా అమ్మకాలు




కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 23: కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర దిశా పోలీస్ స్టేషన్ పక్కన నౌక్ నామ్ ఖాన్ కలక్షత్రంలో బుధవారం దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ మహోత్సవ ఉత్పత్తిదారులచే నేరుగా అమ్మకాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని దాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, అడ్వకేట్. ఓబుల్ దాస్ తెలిపారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్జ్ రాజంపేజడ్జ్ రాజంపేట పోక్సో జడ్జి ఎస్ ప్రవీణ్ కుమార్, జడ్జి ప్రత్యూష, లీగల్ సర్వీసెస్ అథారిటీస్ సెక్రటరీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దాస్ ఎడ్యుకేషనల్ వెల్ పర్ సొసైటీ గత ఐదు సంవత్సరాలుగా కడప జిల్లా వివిధ జిల్లాలలో తయారయ్య అనేక హస్తకళ వస్తువులు చేనేత వస్త్రములు స్వయం సహాయక సంఘాల ద్వారా తయారుచేయబడిన వివిధ ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలు ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నాబార్ ఆధ్వర్యంలో జరుపబడుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి డి ఎం విజయ విహారి, రిటైర్డ్ ఏపీజీబీ మేనేజర్ జానుమద్ది విజయభాస్కర్, జె సురేష్ సహాయం, షేక్ అరుణ్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం...

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి భారీగా తరలి వెళ్లిన జనసైనికులు..

ముఖ్యఅతిథిగా హాజరైన హిందూపురం ఎంపీ బికే పార్థసారథి..





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 24 : అనంతపురం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకార వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బుధవారం విజయవాడ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రధాన కార్యాలయంలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లీలా కృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి హాజరు కాగా.. పత్తి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి జనసైనికులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకరణ అనంతరం పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తమ చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. రైతుల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తామని పత్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

# నిరుద్యోగులకు వరం మెగా డీఎస్సీ

- : మెగా డీఎస్సీ -2025 లో ప్రతిభ కనబరిచిన వారు ఉద్యోగ నియామక పత్రాలను తీసుకునేందుకు అమరావతికి పయనం

- : మా జీవితాలు మారాయంటూ అభ్యర్థుల ఆనందోత్సవాలు

- : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు

అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మెగా డీఎస్సీ -2025 ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయడం నిరుద్యోగులకు వరంగా మారింది. మెగా డీఎస్సీ -2025 ద్వారా జిల్లాలో నిరుద్యోగుల జీవితాలు మారాయి. ఈనెల 25వ తేదీన అమరావతిలో మెగా డీఎస్సీ -2025లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించేందుకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జిల్లా నుంచి 45 బస్సులు ఏర్పాటు చేశారు. అందులో అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు, విద్యా శాఖ అధికారులు మొత్తం 2,100 మంది వరకు అమరావతికి వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని పీవీకేకే కళాశాల నుంచి బుధవారం అమరావతికి బస్సులు బయలుదేరడం జరిగింది. అనంతపురం నుంచి గుత్తి, డోన్, కర్నూలు, దోర్నాల, నరసరావుపేట మీదుగా గుంటూరు చేరుకునేలా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశామని డిఈఓ ప్రసాద్ బాబు తెలిపారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు సజావుగా అమరావతికి వెళ్లి మెగా డీఎస్సీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి అనంతపురం వచ్చేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు తమ అభిప్రాయాలను తెలియజేశారు.








### 1. రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.

- : కోదూరు శ్రావణి, చెర్లోపల్లి గ్రామం, రామగిరి మండలం, డీఎస్సీలో 32వ ర్యాంక్.

- నేను నాలుగు సంవత్సరాల నుంచి డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాను. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే త్వరగా మెగా డీఎస్సీ వదిలారు. తాము ఆలస్యం అవుతుందని భావించాం, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి టీచర్ పోస్టులను భర్తీ చేశారు. నేను డీఎస్సీలో 32వ ర్యాంక్ సాధించాను. నేను సింగల్ పేరెంట్ ని. మాలాంటి నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పించారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

### 2. నిరుద్యోగుల జీవితాలు మారాయి.

- : కే.విక్టర్ డానియల్, అనంతపురం, స్కూల్ అసిస్టెంట్, డీఎస్సీలో 309 వ ర్యాంక్.

నేను 25 ఏళ్లుగా ఫోటో జర్నలిస్ట్ గా పని చేశాను. అయితే రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు వయస్సు పెంచడం ద్వారా నాకు మెగా డీఎస్సీ రాసే అవకాశం లభించింది. ఆరు నెలలుగా నేను డీఎస్సీకి ప్రిపేర్ అయ్యాను. డీఎస్సీలో 309 వ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్ట్ సాధించాను. డీఎస్సీలో ఎంపిక కావడంతో కుటుంబ పోషణకు ఇబ్బంది లేకుండా పోయింది. మాలాంటి నిరుద్యోగుల జీవితాలు మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం తీసుకునేందుకు అమరావతికి వెళుతున్నాను. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

### 3. మెగా డీఎస్సీ నిర్వహించడం సంతోషకరం.

- : జె.కృపా నాయుడు, డీఎస్సీలో 192వ ర్యాంక్, మల్లేనిపల్లి గ్రామం, పెద్దవడుగూరు మండలం, అనంతపురం జిల్లా.

నాకు తల్లిదండ్రులు లేరు. మా అన్నయ్య నన్ను చదివించారు. నేను డీఎస్సీ లో 192 ర్యాంకు సాధించగా, ఎస్.జి.టి వచ్చింది. ఇంతకుముందు 2015లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా నాకు ప్రతిభా అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉద్యోగ నియామక పత్రం తీసుకుంటున్నాను. ఇందుకు చాలా ఆనందంగా ఉంది. 27 ఏళ్ల చిన్న వయసులోనే నాకు ఉద్యోగం రావడం పట్ల చాలా సంతోషంగా ఉంది. మాలాంటి నిరుద్యోగ యువతకు శాశ్వతంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నాను

# ఉన్నవి బాగుచేయక కొత్త విద్యా సంస్థలెందుకు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, గత ప్రభుత్వం ఒక విధానంగా ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను, యూనివర్సిటీలను ధ్వంసం చేసిందనీ, ఫలితంగా వెల్లువెత్తిన వ్యతిరేకత వలన ఎన్నికలలో ఓడిపోయిందనీ మీకు తెలియని విషయం కాదు. ఆలస్యంగానైనా విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువచ్చి అందరికీ విద్య అందించాలన్న మీ లక్ష్యంతో మేము ఏకీభవిస్తున్నాం. అయితే ఈ లక్ష్యాలు నెరవేరడానికి ఎటువంటి విద్యా విధానం తీసుకురావాలనేదే చర్చనీయాంశం. సెప్టెంబర్ 17న జరిగిన ముఖ్యమంత్రి సమీక్షా సమావేశంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 20 నుంచి 25 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల కోసం రూ.21వేల కోట్లు, ఉన్నత సాంకేతిక, డిజిటల్ విద్య కోసం రూ.9వేల కోట్లు, మొత్తం కలిపి రూ.30వేల కోట్ల వరకు నిధులు అవసరమని మీరు చెప్పారు. ఈ నిధులను రుణాల ద్వారా సేకరించడానికి ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఒక్కొక్క గురుకులం కోసం సేకరిస్తున్న భూములను ఈ ప్రత్యేక కార్పొరేషన్ ఆస్తిగా మార్చి, దానిని తాకట్టు పెట్టి రుణాలను తీసుకొస్తామని కూడా చెప్పారు. ఈ రుణాలు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, ఇతర బ్యాంకుల నుంచి తీసుకోవాలని మీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడ విషయం ఏమిటంటే ఇప్పటికీ మన రాష్ట్రంలో సుమారు 30 వేల పాఠశాలలు, 300 కళాశాలలు, 17 యూనివర్సిటీలు ప్రభుత్వ రంగంలో ఉన్నాయి. విద్యా రంగంలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ఆపివేసి, ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాసంస్థలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులు మీరు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలని, ప్రైవేటు రంగంలో స్కిల్ యూనివర్సిటీ అని, స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొద్దిమందికే ఉపయోగపడే కొత్త నిర్ణయాలు చేస్తున్నారు. కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నారు. విద్యారంగంలో కొద్దిమందికి ఉపయోగపడే గురుకులాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏర్పాటు చేసింది. అదే సమయంలో పేదలు, దళితులు, ఆదివాసీలు చదువుకునే వేలాది విద్యాసంస్థలను ధ్వంసం చేసింది. మీరు కూడా ఇప్పుడు వేలాది ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేసి ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు కొద్దిమందికే ఉపయోగపడతాయి. లక్షలాదిగా ఉన్న పేద బిడ్డలందరికీ విద్యను అందించలేవు. అవి ప్రధానంగా రాజకీయ నాయకుల, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమేనని తెలుస్తూనే ఉన్నది. ప్రభుత్వ రంగంలో ఉన్న పాఠశాలలు ఎన్నో సమస్యలతో ఉన్నాయి. ఇప్పటికీ మీ ప్రభుత్వం తరఫు నుంచి పత్రికా ప్రకటనలు తప్ప నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యకు ఒక స్పష్టమైన ప్రణాళిక లేదు. ప్రాథమిక పాఠశాలల్లో సగటున ఐదుగురు టీచర్లు ఉండవలసిన చోట ఇద్దరూ లేదా ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారు. ఒకే టీచర్ ఉన్న పాఠశాలలు 4,235 వరకు ఉన్నాయి. ఇది చాలదన్నట్టు విద్యాశాఖ పంపించిన ఉత్తర్వుల ప్రకారం 60 కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న 15వేల పాఠశాలలకు ఇద్దరు టీచర్లను మాత్రమే ఇస్తామని తెగేసి చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుంటే 20 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లనీ, ఆ తరువాత 1:20 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో ఉపాధ్యాయులను కేటాయిస్తే తప్ప 15 వేల పాఠశాలలు మూతపడే పరిస్థితులు మారవు. బాలికలకు మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఇప్పటికీ 2,811 ఉన్నాయి. అంటే మౌలిక సదుపాయాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం అవుతున్నది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు 26 జిల్లాలలో డీఈఓలు లేరు. అలాగే 612 మండలాలకు 596 మండలాల్లో మండల విద్యాశాఖ అధికారులు లేరు. డైట్ కళాశాలలో 92 శాతం, ఎస్‌సీఈఆర్‌టీలో 95శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా జీరో ఎన్‌రోల్మెంట్ స్కూళ్లు అనే ఒక విష పరిణామం విద్యారంగంలో ఏర్పడి, సంవత్సరానికి రెండు వేల వరకు స్కూళ్లు మూతపడుతున్నాయి. ఇక 20శాతం డిగ్రీ కాలేజీల్లో కూడా ఇప్పటికీ విద్యార్థినులకు మరుగుదొడ్లు లేవు. కొన్ని సబ్జెక్టులలో 150 మంది విద్యార్థులు ఉన్నా కూడా ఒకరే అధ్యాపకుడు బోధిస్తున్నాడు. ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల నడ్డి విరిగిపోయింది. ప్రైవేటు పాఠశాలల, కళాశాలల దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. గత రెండేళ్లుగా అన్ని స్కూళ్లలో, కాలేజీలలో మౌలిక సదుపాయాలు కల్పించి, అవసరమున్నంతమంది టీచర్లను నియమించాలని, ప్రైవేటు కార్పొరేటు పాఠశాలల, కళాశాలల ఫీజులను రెగ్యులేట్ చేయాలని అడిగితే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇక యూనివర్సిటీ విద్యకు వస్తే ప్రభుత్వ రంగంలో ఉన్న దాదాపు 17 యూనివర్సిటీలను అభివృద్ధి చేసే బదులు ప్రైవేటు రంగంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అని, స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. మీరు చెప్పినట్టుగా ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలు ఒకప్పుడు దేశ విద్యారంగంలోనే కీలక పాత్ర పోషించాయి. కానీ వాటి పరిస్థితులు ఇప్పుడు హృదయ విదారకంగా తయారయ్యాయి. మీరు ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి ‘వైస్ చాన్సలర్‌కి ప్రభుత్వాన్ని డబ్బులు అడగటం రావడం లేదని, వెయ్యి కోట్లయినా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నా’మని సెలవిచ్చారు. కానీ మీరు ప్రవేశపెట్టిన గత బడ్జెట్‌లో అన్ని యూనివర్సిటీలకు కలిపి కేటాయించిన డబ్బులు రూ.450కోట్లు దాటలేదు. యూనివర్సిటీలకు భిక్షం వేసినట్లుగా రూ.35%-%40 కోట్లు ఇచ్చారు. యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులు రెండు వేల వరకు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ మౌలిక వసతులు కల్పించడం, అధ్యాపకుల నియామకాలు చేపట్టే బదులు వినాశకరమైన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రైవేటు రంగంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అని ఐటీ కంపెనీలు టెక్నాలజీ, డిజిటల్ ఎక్విప్‌మెంట్ అమ్ముకోవడానికి ఉపయోగపడే విద్యా విధానాన్ని తీసుకొస్తున్నారు. ఇది పేద ప్రజలకు ఉపయోగపడే విద్యా విధానం కాదు. పారదర్శకంగా బడ్జెట్ ద్వారా విద్యకు మీ మేనిఫెస్టోలో పెట్టినట్టయినా కనీసం 15శాతం నిధులు కేటాయించకుండా మీ మేనిఫెస్టోను మీరే విస్మరించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం కార్పొరేషన్ పెట్టి, అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించినట్టుగా, మీరు కూడా విద్యా కార్పొరేషన్ పెట్టి అదే బాటలో నడుస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే మీరు తీసుకొస్తున్న మార్పులు అటు కాంట్రాక్టర్లకు, ఇటు ఐటీ కంపెనీలకు ఉపయోగపడతాయి తప్ప ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం ఉపయోగపడవు. ఇప్పటికైనా అట్టడుగు కులాలకు, వర్గాలకు నాణ్యమైన విద్య అందించడానికి బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. మీరు తీసుకొస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రతిపాదనలను విరమించుకోవాలి. డిజిటల్ విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం మానుకుని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను కల్పించి, అవసరం ఉన్నంత మంది ఉపాధ్యాయులను,

# ప్రజల కంటే ప్రతిపక్ష హోదా ముఖ్యమా

పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి అసెంబ్లీ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత దేవుని పేరు మీద ప్రమాణం చేశారు. శాసనం ద్వారా స్థాపించబడిన భారత రాజ్యాంగంపై నిజమైన విశ్వాసం చూపుతాననీ, భారత సార్వభౌమత్వాన్నీ సమగ్రతనూ కాపాడతాననీ, తాను చేపట్టబోయే విధిని నమ్మకంగా నిర్వర్తిస్తాననీ గంభీరంగా ప్రమాణం చేశారు. ఆ పిమ్మట అసెంబ్లీకి హాజరు కాకుండా ఆ ప్రమాణాన్ని ఉల్లంఘించారు. కాబట్టి ఆయన శాసనసభ్యులుగా కొనసాగడానికి అర్హులు కాదు. వారిపై అనర్హత వేటు వెయ్యవచ్చు. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి తాను గవర్నర్ ప్రసంగానికి హాజరు అయ్యానంటారు జగన్. కానీ గవర్నర్ ప్రసంగం సెషన్ కాదు. గవర్నర్ ప్రసంగానికి హాజరైనంత మాత్రాన ఆ నాయకుడిని సభకు హాజరైనట్టుగా లెక్కించలేం. అసెంబ్లీ నిబంధనల ప్రకారం రాజ్యాంగంలోని 101క్లాజ్ 4 ప్రకారం వరుసగా 60 రోజులు ఏ కారణం లేకుండా సభకు రాకపోతే సభ్యుల సభ్యత్వం రద్దు అవుతుంది. అట్లాగే, పిల్లలు ‘బిస్కెట్ ఇస్తేనే స్కూలుకి వెళ్తాను’ అన్నట్లు, జగన్ తాను మాట్లాడినంతసేపు మైక్ ఇస్తే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఆ అధికారం స్పీకర్‌కు మాత్రమే ఉన్నది. ప్రజలకు నవ్వు తెప్పించే ఇలాంటి ప్రకటనలు జగన్ మానుకోవాలి. గత ఐదేళ్లు గట్టిగా మైక్ అడిగినందుకు తెలుగుదేశం ఎమ్మెల్యేలను ఎన్నిసార్లు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారో ఒకసారి ఆయన గుర్తు తెచ్చుకోవాలి. ఐదేళ్ల పాటు సభను ఎంత అప్రజాస్వామికంగా నిర్వహించారో దేశమంతా చూసింది. ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజావాణిని వినిపించాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హితవచనం. చట్టసభల సభ్యులు శాసన నిర్మాతలు. జనజీవితాలను ప్రభావితం చేసే చట్టాలను రూపొందిస్తారు. అధికార, ప్రతిపక్ష సభ్యులు కలిసికట్టుగా ప్రజా ప్రయోజనాలను నెరవేర్చాల్సింది పోయి, తాము అసలు అసెంబ్లీకి వెళ్లేది లేదని పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి తెగేసి చెప్పి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. చట్టసభ మొత్తం సభ్యుల సంఖ్యలో పది శాతం సీట్లు కలిగిన విపక్ష పార్టీకే ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వాలన్న నిబంధన ఉన్నది. లోక్‌సభ తొలి స్పీకర్ జి.వి. మవులాంకర్ విధించిన ఆ నిబంధన ఏడున్నర దశాబ్దాలుగా యావద్దేశమూ అమలు చేస్తున్నది. అందుకే 1969 వరకు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అంటూ ఎవరూ లేరు. తర్వాత కూడా 5వ, 7వ, 8వ లోక్‌సభలలోనూ ప్రతిపక్ష హోదా దక్కలేదు. ఆ తర్వాత 2014%-%2024 మధ్యలోనూ అదే పరిస్థితి. లోక్‌సభలో పదిశాతం సీట్లు లేకపోయినా తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న కాంగ్రెస్ పార్టీ వినతిని 2014లో నాటి స్పీకర్ తిరస్కరించారు. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌కు గుర్తింపు ఎందుకు ఇవ్వకూడదో చెబుతూ అప్పటి అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా ముకుల్ రోహత్గీ లోక్‌సభకు తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రతిపక్షహోదా ఇవ్వాల్సింది ప్రజలు. వాళ్లు ఇవ్వని దాని కోసం జగన్ మూర?ంగా మంకుపట్టుపట్టడం అజ్ఞానానికి, అహంకారానికి నిదర్శనం. ‘ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబుకు ఉన్న 23 మంది సభ్యుల్లో “అయిదుగురిని లాగేస్తే 18 మంది అవుతారు, అప్పుడు ప్రతిపక్ష హోదా కూడా ఊడుతుంది,” అంటూ 2019 జూన్ 13న ముఖ్యమంత్రిగా మీరు మూర్తీభవించిన అహంకారంతో నిండు శాసనసభలో వీరంగం వేసింది గుర్తు లేదా జగన్‌రెడ్డీ? ప్రజలు మీపై తిరగబడి, సంఖ్యాబలం అంతా ఊడ్చి పారేసి, 11 నెంబరు మిగిల్చాక, ఇప్పుడు ప్రతిపక్ష హోదా కావాలంటూ స్పీకర్‌కు లేఖ రాయడానికీ, దాని కోసమే హైకోర్టు దాకా వెళ్లడానికీ సిగ్గుగా అనిపించలేదా? పోనీ కనీసం ఆ కేసు పరిష్కారమయ్యే దాకా అయినా అసెంబ్లీకి వచ్చే ఓపిక లేదా? చివరికి తా చెడ్డ కోతి వనమెల్లా చెరచిందన్నట్టు మీ ఎమ్మెల్యేలను కూడా సభకు రాకుండా అడ్డుపడుతున్నారే! ఇది అప్రజాస్వామిక, నిరంకుశ పెత్తందారీ పోకడలకు పరాకాష్ఠ కాదా?’ 2019 ఎన్నికల్లో ప్రజలు తనకు 23 సీట్లు మాత్రమే ఇచ్చినా చంద్రబాబు కుంగిపోకుండా, చిన్నతనంగా భావించకుండా బాధ్యతగా శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు అడుగడుగునా అవమానించినా భరించారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి అయివుండి కూడా ప్రతిపక్ష స్థానంలో కూర్చోవడానికి నామోషీ పడలేదు. అది ప్రజలు తన మీద ఉంచిన బాధ్యతగా గుర్తించి వ్యవహరించారు. ఐదేళ్లపాటు నిరంకుశ చక్రవర్తిలా వ్యవహరించిన జగన్‌రెడ్డికి ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చోవడం నామోషీగా ఉన్నట్టుంది. ఇలాంటి వ్యక్తులకు ప్రజాస్వామ్య రాజకీయాల్లో పాల్గొనే అర్హత ఉన్నదా? నిజంగా ప్రజా సమస్యల పట్ల బాధ్యత ఉంటే ప్రతిపక్ష హోదాతో సంబంధం లేకుండానే సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన నిలబడి పోరాడేవారు. శాసనసభ్యుడిగా తమ బాధ్యతలు నిర్వర్తించకుండా ‘అసలైన జనోద్ధారకుడిని నేనే’ అంటే నమ్మడానికి ప్రజలు ఇప్పుడు సిద్ధంగా లేరు. నలభై శాతం ఓట్లు తమకు వచ్చాయని చెప్పుకొనే జగన్‌రెడ్డి ఆ ఓట్లు వేసిన తమ తరఫున ఎందుకు మాట్లాడరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష హోదా కోసం చేసే రాద్ధాంతం అంతా జగన్ హోదా కోసమే తప్ప ప్రజల కోసం కాదనీ, నిజంగా ప్రజాపక్షం అయితే వారి తరఫున ప్రశ్నించే అవకాశమున్నా అసెంబ్లీకి వెళ్లకుండా ఎందుకు ఉంటారనీ ప్రశ్నిస్తున్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా ఎమ్మెల్యేలుగా జీతం ఇతర అలెవెన్సులు ఎలా పొందుతారని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులకు ప్రజల పట్ల బాధ్యత ఉంటే అసెంబ్లీకి వెళ్ళండి ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించండి.




Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710